


# నవభూమి

## జిల్లా అనుబంధం

03 నవంబర్,2024 ఆదివారం పేజీలు:10

www.epaper.navabhoomi.in



## ధాన్యం కొనుగోలు కేంద్రాలను

# వెంటనే ప్రారంభించాలి

- రాష్ట్ర ఆహార, పౌర సరఫరాల శాఖల మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి
- ధాన్యం నిల్వ చేసేందుకు అవసరమైన ఇంటర్మీడియట్ గోడౌన్‌లను గుర్తించాలి
- రైస్ మిల్లుల వద్ద తాలు పేరుతో ఎటువంటి కోతలు విధించడానికి వీలు లేదు
- ధాన్యం కొనుగోళ్ల పై వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించిన మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి

**ఖమ్మం-నవభూమిబ్యూరో, నవంబర్ 2:** జిల్లాలలో నిర్దేశించుకున్న ప్రణాళిక ప్రకారం ధాన్యం కొనుగోలు కేంద్రాలను పూర్తి స్థాయిలో వెంటనే ప్రారంభించాలని రాష్ట్ర ఆహార, పౌర సరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి అన్నారు. శనివారం మంత్రి, హైదరాబాద్ లోని సచివాలయం నుంచి ధాన్యం కొనుగోళ్లపై రాష్ట్ర ఉన్నతాధికారులతో కలిసి అన్ని జిల్లాల కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించగా, ధాన్యం కొనుగోళ్లపై





తీసుకోవాల్సిన చర్యల గురించి పౌర సరఫరాల శాఖ ప్రధాన కార్యదర్శి డి.ఎస్. చౌహన్ అధికారులకు సూచించారు. ఈ సందర్భంగా మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ, ధాన్యం కొనుగోలు ప్రక్రియ ప్రభుత్వానికి అత్యంత ప్రతిష్టాత్మకమని, ఏ చిన్న ఇబ్బంది లేకుండా సమర్థవంతంగా ధాన్యం కొనుగోలు జరిగేలా జిల్లా కలెక్టర్లు ప్రత్యేకంగా పర్యవేక్షించాలని అన్నారు. ప్రభుత్వం కొన్ని వేల కోట్ల రూపాయలు ఖర్చు చేసి ధాన్యం కొనుగోలు ప్రక్రియ చేపట్టిందని అన్నారు. సన్న రకం ధాన్యం సాగు ప్రోత్సహించేందుకు ప్రభుత్వం క్వింటాల్ కు 500 రూపాయల బోనస్ ప్రకటించిందని తెలిపారు. జిల్లాలో రూపొందించుకున్న ప్రణాళికల ప్రకారం ధాన్యం కొనుగోలు కేంద్రాలను పూర్తి స్థాయిలో ప్రారంభించాలని, కొనుగోలు కేంద్రాల వద్ద అవసరమైన ప్యాడీ క్లీనర్, ఇతర సామాగ్రి వెంటనే యుద్ధ ప్రాతిపదికన ఏర్పాటు చేయాలని అన్నారు. దొడ్డు రకం ధాన్యం, సన్న రకం ధాన్య కొనుగోలు కేంద్రాలకు ఎట్టి పరిస్థితుల్లోనూ రావద్దని అన్నారు. జిల్లాలో రైస్ మిల్లుల వద్ద తాలు పేరుతో ఎటువంటి ధాన్యం కోతలు చేయవద్దని, కొనుగోలు కేంద్రాల వద్ద నాణ్యత ప్రమాణాలు పరిశీలించిన తర్వాత కొనుగోలు చేయాలని, రైతులకు ఎటువంటి నష్టం రావడానికి వీలు లేదని మంత్రి స్పష్టం చేశారు. ధాన్యం నాణ్యత ప్రమాణాలను విస్తృతంగా ప్రచారం చేయాలని, రైతులు ధాన్యాన్ని ఆరబెట్టుకొని కొనుగోలు కేంద్రాలకు తీసుకుని రావాలని మంత్రి సూచించారు. జిల్లాలోని రైస్ మిల్లర్లకు ధాన్యం కేటాయింపు కోసం బ్యాంకు గ్యారంటీ తప్పనిసరి చేస్తూ ప్రభుత్వం నిర్ణయించి ఉత్తర్వులు జారీ చేసిందని, వీటిని కట్టుదిట్టంగా అమలు చేయాలని అన్నారు. రైస్ మిల్లర్లతో సమావేశాలు నిర్వహించాలని, ప్రభుత్వ ఉత్తర్వులు 27 పై చర్చించాలని, రైస్ మిల్లర్లచే బ్యాంక్ గ్యారంటీ తీసుకుని ధాన్యం కేటాయింపు చేయవచ్చుని అన్నారు. రైస్ మిల్లర్లు బ్యాంకు గ్యారంటీ సమర్పించని పక్షంలో జిల్లాలో కొనుగోలు చేసిన ధాన్యం భద్ర పరిచేందుకు అవసరమైన మేర ఇంటర్మీడియట్ గోడౌన్ సన్నద్ధం చేయాలని, ప్రతి



జిల్లాలో ధాన్యం కొనుగోలు ఫోన్ నెంబర్ తో కూడిన గ్రీవెన్స్ సెల్ ఏర్పాటు చేయాలని అన్నారు. గతంలో ఎన్నడూ లేని విధంగా 48 గంటల్లో చెల్లింపులు పూర్తయ్యేలా చూడాలని అన్నారు. పక్క రాష్ట్రాల ధాన్యం మన కొనుగోలు కేంద్రాలకు రాకుండా సరిహద్దుల వద్ద చర్యలు తీసుకోవాలని మంత్రి ఆదేశించారు. కూసుమంచి తహసీల్దార్ కార్యాలయం నుండి వీడియో సమావేశంలో పాల్గొన్న జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ మాట్లాడుతూ, ప్రభుత్వ ఆదేశాల ప్రకారం జిల్లాలో ధాన్య కొనుగోలుకు చర్యలు చేపట్టినట్లు తెలిపారు. జిల్లా వ్యాప్తంగా 323 ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేసి, రైతులకు ఎటువంటి ఇబ్బందులూ లేకుండా కనీస మద్దతు ధరకు ధాన్యం కొనుగోలు చేస్తున్నట్లు, ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో అన్ని మౌళిక సౌకర్యాలు, గన్ని బ్యాగులు, టార్పలిన్ లు అందుబాటులో ఉంచినట్లు తెలిపారు.




7

# నేడు ఇల్లెందుకు ఇద్దరు మంత్రుల రాక

- ప్రమాణ స్వీకారం చేయనున్న వ్యవసాయ మార్కెట్ కమిటీ పాలకవర్గం

**ఇల్లెందు టౌన్ నవంబర్ 2 నవభూమి ప్రతినిధి:** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఇల్లెందు పట్టణానికి నేడు ఆదివారం ఇద్దరు మంత్రులు రానున్నారు. సాయంత్రం 4 గంటలకు ఇల్లెందు వ్యవసాయ మార్కెట్ కమిటీ పాలకమండలి ప్రమాణ స్వీకార కార్యక్రమం స్థానిక మార్కెట్ యార్డ్ నందు ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా రాష్ట్ర రెవిన్యూ, గృహ నిర్మాణ, సమాచార శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు, మహబూబాబాద్ పార్లమెంట్ సభ్యులు పోరిక బలరాం నాయక్ స్థానిక ఇల్లెందు ఎమ్మెల్యే కోరం కనకయ్య, పినపాక ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు, వైరా ఎమ్మెల్యే రాందాస్ నాయక్





తదితరులు హాజరవుతున్నారు. వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్‌గా ఇల్లెందు మండలం మాణిక్యారం ఏరియాకు చెందిన బాణోతు రాంబాబు ప్రమాణ స్వీకారం చేయనున్నారు.

## కులగణన సర్వేపై అవగాహన

# జిల్లా విస్తృతస్థాయి సమావేశం

- పాల్గొన్న నలుగురు ఎమ్మెల్యేలు

**కొత్తగూడెం నవంబర్ 2నవభూమి ప్రతినిధి:** కులగణన సర్వేపై అవగాహన జిల్లా విస్తృతస్థాయి సమావేశం జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు, తెలంగాణ రాష్ట్ర అటవీ అభివృద్ధి కార్పొరేషన్ చైర్మన్ పొదెం వీరయ్య అధ్యక్షతన శనివారం కేసీఓఏ క్లబ్ లో జరిగింది. ఎమ్మెల్యేలు కోరం కనకయ్య, పాయం వెంకటేశ్వర్లు, తెల్లం వెంకట్రావు, జారే ఆదినారాయణ, మాజీ ఎమ్మెల్సీ బాలసాని లక్ష్మీనారాయణ, జెడ్పి మాజీ చైర్మన్ కంచర్ల చంద్రశేఖర్ రావు, భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కాంగ్రెస్ పార్టీ టిపిసిసి సభ్యులు వివిధ అనుబంధ సంఘాల నాయకులు,



జిల్లాలోని అన్ని మండలాల నుంచి విచ్చేసిన ముఖ్య నాయకులు కార్యకర్తలు హాజరయ్యారు.

# ఎస్పీకి వినతి పత్రం అందజేసిన హెూమ్ గార్డులు

**కొత్తగూడెం నవంబర్ 2 నవభూమి ప్రతినిధి:** జిల్లాలో పనిచేయుచున్న హెూంగార్డ్ ఆఫీసర్స్ పలు సమస్యలపై జిల్లా ఎస్పీ రోహిత్ రాజును శనివారం కలిసి ఒక మెమొరండం ఇచ్చారు. జిల్లా ఎస్పీ సానుకూలంగా స్పందించి అధికారుల దృష్టికి తీసుకొని వెళ్లి సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని హామీ ఇచ్చినారు. కార్యక్రమంలో ఏ ఆర్ డీ ఎస్పీ సత్యనారాయణ, హెూంగార్డ్స్ ఆర్ ఐ నరసింహారావు, ఏ ఆర్ ఎస్ ఐ సత్తార్, యూనిట్ ఇంచార్జ్ హెడ్ కానిస్టేబుల్స్, రైటర్స్, అలాగే జిల్లా హెూంగార్డ్స్ అసోసియేషన్ అధ్యక్షు లు



సత్యనారాయణ, అసోసియేషన్ సభ్యులు, తదితర హెూంగార్డులు పాల్గొన్నారు.


విధులకు రాకుంటే..

రాం.. రాం 7

# రైతుల ఉసురు తీసిన రాక్షసుడు ప్రధాని నరేంద్ర మోడీ

- పెట్టుబడిదారులకు రూ.14 లక్షల కోట్లు మాఫీ
- స్వామినాథన్ కమిషన్ సిఫార్సులు అమలు చేయాలి
- రుణమాఫీ చేయకపోతే రైతులతో కలిసి రోడ్లు ఎక్కుతాం:
- సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు పోతినేని సుదర్శన్ రావు




**పోలెబోయిన శ్రీకాంత్,బోనకల్-నవభూమి: నవంబర్ 2:** తమ సమస్యల పరిష్కారం కోసం ఆందోళన చేస్తున్న 761 మంది రైతులను బలిగొన్న నరరూప రాక్షసుడు ప్రధానమంత్రి నరేంద్ర మోడీ అని, పెట్టుబడిదారులకు ప్రధానమంత్రి 14 లక్షల కోట్ల మాఫీ చేసిన ఘనుడని సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు పోతినేని సుదర్శన్ రావు ఘాటుగా విమర్శించారు. మండల పరిధిలోని మోటమర్రి గ్రామంలోని ఎర్రబోయిన నాగేశ్వరరావు నగర్ లో 9వ సిపిఎం మండల మహాసభ కిలారు సురేష్, జొన్నలగడ్డ సునీత, గుగులోతు పంతు అధ్యక్షతన శనివారం జరిగింది. తొలుత మహాసభల ప్రారంభ సూచికంగా సిపిఎం సీనియర్ నాయకులు బండి బసవయ్య, తాతా వెంకయ్య సిపిఎం పతాకాలను ఆవిష్కరించారు. అనంతరం సిపిఎం జాతీయ కార్యదర్శి సీతారాం ఏచూరి, మరికొందరి అమరవీరులకు పోతినేని సుదర్శన్ రావు, జిల్లా కార్యదర్శి నున్నా గేశ్వరరావు, రాష్ట్ర కమిటీ సభ్యులు పొన్నం వెంకటేశ్వరరావు జిల్లా కార్యదర్శి సభ్యులు బండి రమేష్, బొంతు రాంబాబు, చింతలచెరువు కోటేశ్వరరావు మండల కార్యదర్శి దొండపాటి నాగేశ్వరరావు తదితరులు పూలమాలలు వేసి నివాళులర్పించారు. సంతాప తీర్మానాన్ని బంధం శ్రీనివాసరావు ప్రవేశపెట్టగా కార్యదర్శి నివేదికను దొండపాటి నాగేశ్వరరావు ప్రవేశపెట్టారు. అనంతరం జరిగిన మహాసభలో ఆయన మాట్లాడుతూ ఖమ్మం జిల్లాలో మొట్టమొదటిగా సాగునీటి ప్రాజెక్టుల ప్రాధాన్యతను గుర్తించి ఆ ప్రాజెక్టుల సాధన కోసం పాదయాత్ర చేసింది సిపిఎం మాత్రమే నన్నారు. జిల్లాలో ముగ్గురు మంత్రులు ఉన్నప్పటికీ జిల్లా ప్రాజెక్టులు పూర్తి చేయలేకపోవటం చాలా బాధాకరమన్నారు. రైతులకు వ్యవసాయ రుణాలు ఇచ్చేటప్పుడు రేషన్ కార్డు ఆధారంగా రుణాలు ఇచ్చారా అని ఆయన ప్రశ్నించారు. కానీ రుణాలు మాఫీ చేసేటప్పుడు రేషన్ కార్డు దేనికి లింకు పెడుతున్నారని, ఇది ప్రభుత్వ అసమర్ధతకు నిదర్శనం అని ఆయన విమర్శించారు. ఎన్నికల సమయంలో కాంగ్రెస్ అధికారం కోసం ఇచ్చిన ఆరు




గ్యారెంటీ పథకాలను హామీలను ఎందుకు అమలు చేయడం లేదని ఆయన నిలదీశారు. అదేమిటి అని గట్టిగా అడిగితే ఖజానా ఖాళీ అంటున్నారని, ఖజానా ఖాళీ అనే విషయం ఎన్నికల సమయంలో కాంగ్రెస్ నాయకులకు తెలియదా అంటూ ఆయన ప్రశ్నించారు. కౌలు రైతులకు ఇచ్చిన హామీ ఏమైంది అంటూ ఆయన ప్రశ్నించారు. రైతు భరోసా, రైతుబంధు ఏమైందని ఆయన ప్రశ్నించారు. బీఆర్ఎస్ ప్రభుత్వం ప్రజా వ్యతిరేక విధానాలను అవలంబించడం వల్లే ప్రజలు తగిన గుణపాఠం చెప్పారని, అదే పరిస్థితి మీకు కూడా పడుతుందని హెచ్చరించారు. హామీలను అమలు చేయకపోతే సిపిఎం ప్రజా పోరాటాలు నిర్వహిస్తుందని హెచ్చరించారు. రుణమాఫీ చేయకపోతే రైతులతో కలిసి రోడ్లు ఎక్కుతామని హెచ్చరించారు. స్వామినాథన్ కమిషన్ సిఫార్సులను అమలు చేస్తామని కేంద్రంలో బిజెపి ప్రభుత్వం హామీ ఇచ్చిందని, కానీ అధికారంలోకి వచ్చిన తర్వాత ఆ హామీలను ఎందుకు అమలు చేయడం లేదని ప్రశ్నించారు. పెట్టుబడిదారులకు 14 లక్షల కోట్లు మాఫీ చేసిన కేంద్ర ప్రభుత్వం రైతులకు ఎందుకు మాఫీ చేయడం లేదని ఆయన ప్రశ్నించారు. నల్ల చట్టాల రద్దు కోసం రైతులు 369 రోజులు ఢిల్లీలో ఆందోళన చేశారని, ఈ ఆందోళన సమయంలో 761 మంది రైతులను తన పొట్టన పెట్టుకున్న రాక్షసుడు ప్రధానమంత్రి నరేంద్ర మోడీ అని తన దైన శైలిలో విమర్శల వర్షం కురిపించారు. బిజెపి మతోన్మాదం కోసం ఎంతటికైనా తెగిస్తుందని ఇందుకు ఉదాహరణ మణిపూర్ లో జరిగిన సంఘటనలేనన్నారు.



నిరుద్యోగ సమస్య రోజురోజుకి తీవ్రతరం అవుతుందని, ఉపాధి హామీ పథకాన్ని కేంద్ర ప్రభుత్వం నిర్వీర్యం చేస్తుందని విమర్శించారు. రాముడి గుడి కట్టించిన అయోధ్యలో బిజెపి ఓడిపోయిందని, అక్కడ ప్రజలు బిజెపి మతోన్మాద ప్రమాదాన్ని గుర్తించారని, దేశ ప్రజలందరూ త్వరలోనే గుర్తిస్తారన్నారు. నున్నా నాగేశ్వరరావు పొన్నం వెంకటేశ్వరరావు, బండి రమేష్, బొంతు రాంబాబు, చింతలచెరువు కోటేశ్వరరావు, ఐలు రాష్ట్ర నాయకులు ఏడునూతల శ్రీనివాసరావు తదితరులు మాట్లాడారు. ఈ మహాసభలో సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు మడిపల్లి గోపాలరావు వైరా, మధిర రూరల్ మండలాల కార్యదర్శులు, తోట నాగేశ్వరరావు, మంద సైదులు మధిర పట్టణ మాజీ కార్యదర్శి పాపినేని రామ నరసయ్య సిఐటియు జిల్లా నాయకులు శీలం నరసింహారావు మాజీ ఎంపీపీ చిట్టెముదు నాగేశ్వరరావు మోటమర్రి మాజీ సర్పంచ్ కేతినేని ఇందు మోటమర్రి సొసైటీ అధ్యక్షులు బోజడ్ల పుల్లారావు, సిపిఎం మోటమర్రి గ్రామ శాఖ కార్యదర్శి పిక్కెల సీతారాములు వివిధ గ్రామాల నుంచి ప్రతినిధులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. అనంతరం నూతన మండల కార్యదర్శిగా మండల పరిధిలోని చొప్పకట్లపాలెం గ్రామం కు చెందిన కిలారు సురేష్ ను మరో 24 మందిని కమిటీ సభ్యులుగా ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు

# హిమాలయాల్లో ఉన్న కేదార్ నాథ్ ఆలయం కోయ రాజులు నిర్మించిందే

**గుండాల నవంబర్ 2 నవభూమి:** అక్టోబర్ 29, 30, 31 తేదీలలో ఉత్తరాఖండ్ రాష్ట్రంలోని రుద్ర ప్రయోగ జిల్లాల్లో ఉన్న భారతదేశంలోనే అత్యంత ప్రతిష్టాత్మకం అయిన కేదార్ నాథ్ ఆలయాన్ని సమ్మక్క సారలమ్మ ఆర్కియాలజీ, ఇండి జినస్ రీసెర్చ్ ఇనిస్ట్యూట్ పూర్వ మూలాలపై పరిశోధన చేయడం జరిగింది. కోయ సమాజం లో 3 నుండి 7 గొట్లా లో మూడోగట్టు వంశంలోని బంగారు కొండ కాటూరయ్య ముఖ్యమైన వ్యక్తి అతని వంశమే ఈరోజు మూడవ గొట్టు వంశంగా ఏర్పడింది ఈ క్రమంలో కోయ రాజులు ఆ కాలం లో రాసిన పూర్వ తాలపత్ర లలో ఉన్న ఆధారంగా మా ప్రయాణం హరిద్వార్ నుండి గౌరీ కుండ్ కి జరిగింది. 17 మంది పరిశోధన బృందం గౌరికుండ్ నుండి కేదార్నాథ్ కి 22 కిలోమీటర్లు.హిమాలయాలలో మైనస్ డిగ్రీ చలిలో కూడా రాత్రి సమయంలో దట్టమైన అడవి కొండల్లో శశి మందాకిని నది ఒడ్డు నుండి మా కాలి నడక మొదలు అయి తెల్లవారి 9 గంటలకు చేరుకుంది శశి మందానికి 6వ గొట్టు బెరంబోయిన రాజు ఇష్టమైన చెల్లెలు కాబట్టి ఈ నదికి పేరు వచ్చింది పూజలు చేసే సందర్భంలో మందాకిని ఈ నది నుండి నీటిని కుండలో తెచ్చి శివుడి కి అభిషేకం చేసింది కాబట్టి ఆమె పేరుపై వచ్చింది అంటే దేశం లో మధులకు కొండలకు పేర్లు పెట్టింది అడివాసిలే అనేది అర్థం అవుతుంది. ఎటు చూసినా ఎత్తైన కొండలు పేరుకు పోయిన మంచు దృఢమైన స్వెట్టర్ లతో మా బృందం వెళ్ళాము. పరిశోధన కేంద్రం సేకరించి ఉన్న తాలపత్రాలలో చూసినప్పుడు కేదార్నాథ్ ఆలయం కోయ రాజులు కట్టించినట్టు ఇక్కడ మూడవ గొట్టు వారు రాజ్యాలు నడిచ్చినట్టు ఉంది. దానిమీద పరిశోదన చేయాలి అనేధి మా లక్ష్యం. ఇక్కడ సూర్యుడు ఉదయించే సమయం లో సూర్యకిరణాలు హిమాలయా కొండలపై పడుతుంది. అది చూస్తే బంగారం రంగులో త్రిభుజ ఆకారం లో కనిపిస్తుంది. అందుకే 3వ గొట్టు రాజు యొక్క రాజ్యం బంగారు కొండ రూపం లో ఉంది కాబట్టి బంగారు కొండ కాటురయ్య అనే పేరు వచ్చింది ఆ సూర్యోదయం వచ్చిన సందర్భంలో ఆ కొండ పై బంగారం రంగులో కొండ రావడం మేము ప్రత్యక్షంగా చూశాం ఒక పక్క మంచు పైన బంగారం రంగు ఇలా మూలం నిర్ధారణ చేసాము. ఈ గుడి మూడవ గొట్టు వారిది నిర్ధారణ కావడానికి గుడిలో చూసినప్పుడు శివలింగం ఎద్దు గోపురం ఆకారం లో ఉంది. దానిపై కూడా స్పష్టంగా లిపి. ఈ గుడి 3వ గొట్టు రాజ్యాలు నడిచినప్పుడు కట్టించింది. తన తండ్రి కాటురుడు గుర్తు గ రెండవ కొడుకు పిడగా రాజు - ముగలమూయ భార్య కట్టించారు. బేరంబోయిన రాజు భార్య వరందేవి నీ కూడా ఇక్కడ పూజిస్తున్నారు. ఎందుకు అంటే మూడవ గొట్టు కి మొదటి బిడ్డను ఇచ్చినారు కాబట్టి, 6వ గొట్టు వారీ బొట్టు నెలవంక అందుకే వరం దేవి ఉన్న దగ్గర నెలవంక ఉంది గుడిలో ఎక్కడ చూసినా కోయ పూర్వ లిపి ఉంది గుడి పైన చూసినప్పుడు ఐదవ గొట్టు నీ తెలియజేసే గొబ్బే ను పోలిన 5 గుర్తులు, బండాని గోత్రం బొట్టు త్రిశూలం ఉంది. ఈ గుడిలో సమ్మక్క తల్లి కూడా పూజలు అందుకుంటుంది అయిదవ గొట్టు బొట్టు త్రిశూలం. గుడి నిర్మాణం చూసినప్పుడు మూడవ గొట్టు వారి గుర్తులతో నిర్మించబడి ఉంది, గుడి నిర్మాణం కి పేర్చిన రాయి కూడా 3 వరుసలు ఉన్నాయి, గుడి కూడా రాజ్యం గుర్తు త్రిభుజ ఆకారం లో ఉంటుంది. అన్నికంటే ముఖ్యంగా కోయ గోండు రాజ్య సింబల్ ఏనుగు పై సింహం ఉంది అంటే అదే చెపుతుంది ఇది కోయ రాజులు ఏర్పాటు చేసింది అని. దానికి పైన ఒక చిన గుడి ఉంది అక్కడ తుల్ మూతి, నాగులమ్మ, కాలభైరవుడు, వరం దేవి ఉన్నాయి పర్వతాల మీద కూడా లిపి ఉన్నట్టు నిర్ధారణ అయింది మొత్తంగా తాల పత్రాలలో చూసి మా పరిశోధన అనుకున్నట్లు గానే ఇక్కడ స్పష్టంగా ఉన్నాయి. అదే విధంగా ఇక్కడ చిత్ర లిపి రూపం లో ఆరవ గట్టు వంశం బెరంబోయిన రాజు వరాందేవి కొడుకులు పెదరాము( కొమరం) చినరాము(కట్టం), ఈదెల్ పురల్(సోలెం), మైసయ్యా (యెట్టి),దారెల్ రాజ్ (కారం)బంగారు పాపల్(పోడెం) స్పష్టంగా ఇక్కడ గుడి చిత్ర లిపి ఉన్నాయి. ఈ విధంగా కేదార్నాథ్ మూడవ గొట్టు వారిది అని నిర్ధారణ అయింది. ఇక్కడ ఉన్న ఆదివాసీలు కోయ వారే కోటియ, బుక్ష జన్సరిస్,రాజిస్, తారస్, రంగ్ కాస్ గా రాజ్యాంగంలో రాసారు అన్నారు ఈ తెగల పై కూడా పరిశోధన చేయనున్నట్లు పేర్కొన్నారు. ఈ హిమాలయ కొండల్లో అనేక రకాల ఎక్కడ లేని ఔషద మొక్కలు 1000 రకాలుగా ఉన్నట్టు గుర్తించాను. ఆదివాసీలు అనగరికులు



కారని నాగరికత నిర్మాతలు అని ఈ దేశ భూభాగం నీ 18 దిక్కుకులుగా విభజన చేసి పకృతి ఆధారంగా పరిపాలన నడిపరని 101 రాజ్యాలు ఈ దేశం లో కోయ గోండు రాజులు పూర్వం నడిపారు అందులో 18 శక్తి పీఠాలు కూడా పకృతి నీ అంచనా వేయటానికి ఏర్పాటు చేసారు ప్రస్తుత దేశం లో ఉన్న పురాతన కోటలు అన్ని కూడా కోయ రాజుల ఏర్పాటు చేసినవే,మగధ సామ్రాజ్యం నుండి మొదలు కొని గుప్తుల మౌర్యులు,చోళులు,ఇక్ష్వాకులు, రాష్ట్ర కుటులు ఫలించేనా రాజ్యాలన్ని పూర్వం కోయ రాజుల ఏర్పాటు చేసినవే కాలక్రమం లో ఆర్యుల చేతిలో రాజ్యాలు కొల్పోయాక తమ మూలలను పట్టుకొని దట్టమైన గోదావరి లోయ అడవి ప్రాంత లో కి వలస వచ్చి ఆదివాసీల మరినారు అందుకే నేడు వేల్పు జాతర పడిగా గుడ్డ లో కోయ రాజుల చరిత్ర డోలీ మౌఖిక సాహిత్య రూపం లో చేప డుతుంది అధి పుక్కిటి పురాణం కాదు అధి ఈ దేశ మూల చరిత్ర ఆ వైపుగా పరిశోధనలు జరిగిన రోజు ఈ దేశం లో ఇంకోలా వాస్తవ ఆదివాసీల చరిత్ర ఈ దేశం ఆదివాసీలదని గర్వంగా చెపుతుంది, ఆదివాసీల ఆత్మ గౌరవ పతాక ఎగురుతుంది.

# గుండాల గిరిజన గురుకులంలో మెస్ చార్జీల పెంపు పట్ల హర్షం




**గుండాల నవంబర్ 2 నవభూమి:** గురుకుల హాస్టల్ లో దాదాపు 40 శాతం మెస్ చార్జీల పెంపు గత ఏడు సంవత్సరాల నుండి విద్యార్థులు ఎదురుచూస్తున్న ఈ మెస్ చార్జీల పెంపు పట్ల తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కి, ఉపముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క కి, రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి కి, వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరావు కి గుండాల గిరిజన గురుకుల ప్రిన్సిపల్ వి.సత్యనారాయణ వారి అధ్యాపక బృందం విద్యార్థులు కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ మెస్ చార్జీలు పెంపుతో మూడవ తరగతి నుండి ఏడవ తరగతి వరకు నెలకి 1330 రూపాయలు, 8వ తరగతి నుండి 10వ తరగతి విద్యార్థులకు నెలకు 1540 రూపాయలు, ఇంటర్ విద్యార్థులకు 2100 రూపాయలు పెంచడంతో దాదాపు 40 శాతం పెంచడం ద్వారా విద్యార్థులకు సరైన పౌష్టికాహారాన్ని అందించగలుగుతాము. మెస్ చార్జీలు పెంచినందుకు గాను ఈ ప్రభుత్వానికి మరొకసారి కృతజ్ఞతలు తెలియజేస్తున్నామని అన్నారు

# విద్యార్థుల సామర్థ్యాలను పెంపొందించాలి: ఎంఈఓ ప్రసాదరావు





**అశ్వారావుపేట టౌన్ అక్టోబర్ 2 నవభూమి:** విద్యార్థుల కనీస సామర్థ్యాలను పెంపొందించేందుకు ఉపాధ్యాయులు కృషి చేయాలని ఎంఈఓ ప్రసాదరావు అన్నారు. శనివారం అశ్వారావుపేట కాంప్లెక్సు పరిధిలోని అల్లూరి సీతారామరాజునగర్, బిసి కాలనీ ప్రాథమిక పాఠశాలలను ఆయన ఆకస్మికంగా సందర్శించారు. ప్రార్థన సమయానికే ఎ.ఎస్.ఆర్. నగర్ పాఠశాలకు చేరుకొని పాఠశాలలో ప్రార్థన జరిగే తీరును పరిశీలించారు. అనంతరం బిసి కాలనీ ప్రాథమిక పాఠశాలను సందర్శించారు. విద్యార్థుల సామర్థ్యాలను పరిశీలించారు. వర్క్ బుక్స్, మధ్యాహ్న భోజన రికార్డులను పరిశీలించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ వర్క్ బుక్స్ కరక్షన్ వెంటనే చేయాలని సిలబస్ కు అనుగుణంగా వర్క బుక్స్ ను పూర్తి చేయించాలని, ఉపాధ్యాయులు సమయపాలన పాటించాలని, ప్రతిరోజు గ్రంధాలయ పిరియడ్ నిర్వహించాలని గ్రంధాలయానికి కేటాయించిన గదులలోనే నిర్వహించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఆయన వెంట సి.ఆర్.పి ప్రభాకరాచార్యులు పాల్గొన్నారు.

# కార్తీక మాసం సందర్భంగా
# శ్రీ భక్తాంజనేయ స్వామి ఆలయంలో భారీ అన్న ప్రసాదం





**చర్ల నవంబర్ 2 నవభూమి ప్రతినిధి:** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా చర్ల మండలం పాత చర్ల గ్రామంలో పురాతన ప్రసిద్ధి గాంచిన శ్రీ భక్తాంజనేయ స్వామి ఆలయం వద్ద శనివారం కార్తీక మాసం సందర్భంగా దాతలచే అన్నప్రసాద కార్యక్రమం ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ప్రత్యేక విశిష్టత కలిగిన పెద్ద చెరువు దామరకు (గుర్రపు డెక్క ఆకు) లో అన్న ప్రసాదం భక్తులు స్వీకరించడం, దామరాకులు భుజించడం ద్వారా ఎంతో పుణ్యం కలుగుతుందని భక్తాంజనేయ స్వామి కమిటీ వారు తెలియజేశారు. ఎంతో పేరుగాంచిన పురాణ తన ఈ ఆలయానికి గొప్ప విశిష్టత ఉందని స్వయంగా శ్రీ భక్తాంజనేయ స్వామి వారు ఇక్కడ స్వయంభుగా వెలిసినారని సుమారు 160 సంవత్సరాల క్రితమే ఇక్కడ గడింకోట రాజు పూజలు అందించే వారిని ఇక్కడ స్థానిక భక్తులచే గుడి నిర్మాణం జరిగిందని, నిత్యం పూజలు అందుకుంటున్న శ్రీ భక్తాంజనేయ స్వామి వారు ఎంతోమంది భక్తుల కోరికలు తీర్చి కృప కటాక్షాలు మండల ప్రజలపై నిత్యం చూపుతూ భక్తులు శ్రీ భక్తాంజనేయ స్వామి దీవెనలతో పిల్లాపాపలతో సుఖసంతోషాలతో ఉన్నారని స్థానిక గుడి పూజారి మచ్చ వీర్రాజు స్వామి అన్నారు. అలా ఎంతో విశిష్ట కలిగిన శ్రీభక్తాంజనేయ స్వామి ఆలయం వద్ద ప్రతి ఏట కార్తీక పౌర్ణమి సందర్భంగా అన్న ప్రసాదం భక్తుల దాతలచే జరుపుకోవడం ఎంతో సంతోషంగా ఉందని పాత చర్ల శ్రీభక్తాంజనేయ కమిటీ వారు తెలియజేశారు. ఈసారి కార్తీక మాసం సందర్భంగా సుమారు 3000 మందికి పైగా అన్న ప్రసాదం చేయడం జరిగిందని, పూర్వకాలం పద్ధతి దామర ఆకులో అన్న ప్రసాదం చేయడం ఎంతో పుణ్యం కలుగుతుందని భక్తులు గ్రామస్తులు తెలియజేశారు.

# అయ్యప్ప స్వామి ఆలయంలో
# కార్తీకమాస పూజలు మాలదారులకు అన్నదానం ప్రారంభం





**మధిర, నవభూమి, నవంబర్ 2 :** మధిర పట్టణంలోని లడక్ బజార్ అయ్యప్ప నగర్ లో వేంచేసి ఉన్న శ్రీ అయ్యప్ప స్వామి ఆలయంలో కార్తీకమాసం ప్రారంభ సందర్భంగా తొలి రోజు శనివారం ప్రత్యేక పూజా కార్యక్రమాలను నిర్వహించారు. ఈ పూజా కార్యక్రమాల్లో విజయవాడకు చెందిన ప్రముఖ వైద్యులు సనుగుల విజయ శ్రీనివాస్ స్రవంతి దంపతులు పాల్గొన్నారు. ఆలయంలో ప్రత్యేకంగా నివేదన ప్రదక్షణ నిర్వహించారు. అనంతరం మాలదారులకు ఏర్పాటుచేసిన అన్నదానాన్ని ప్రారంభించారు. ప్రతి సంవత్సరం కార్తీకమాసం ప్రారంభం నుండి మండల పూజలు ముగిసేంతవరకు మధిర పరిసర ప్రాంత అయ్యప్ప, భవాని, తదితర మాలదారులకు దాతలు సహకారంతో అయ్యప్ప స్వామి ఆలయం వద్ద ప్రతిరోజు అన్నదానాన్ని నిర్వహిస్తున్నారు. నేటి నుండి డిసెంబర్ 26 వరకు జరిగే ఈ అన్నదాన కార్యక్రమానికి అవసరమయ్యే బియ్యాన్ని పసూర గ్రూప్ ఆఫ్ చైర్మన్ పబ్బతి వెంకట రవికుమార్ వారి సోదరులు వితరణగా అందజేశారు. తొలి రోజు మాలదారులకు అన్నదానాన్ని ప్రముఖ వైద్యులు సనుగుల విజయ శ్రీనివాస్ దంపతులు ఏర్పాటు చేశారు. అదేవిధంగా నవంబర్ 16 నుండి డిసెంబర్ 26 వరకు స్వామివారి ఆలయంలో 17 వ వార్షిక మండల పూజలు నిర్వహించనున్నారు. అదేవిధంగా నవంబర్ 27వ తేదీ నుండి డిసెంబర్ 4 వరకు స్వామివారి ఉత్సవాలను నిర్వహించనున్నారు. కార్యక్రమంలో ప్రముఖ వైద్యులు డాక్టర్ వాసిరెడ్డి రామనాథం, డాక్టర్ వాసిరెడ్డి సతీష్, ఆలయ వ్యవస్థాపక నిర్వాహకులు చలువాది ధర్మారావు, చల్వాది శ్రీనివాసరావు, దేవిశెట్టి రంగారావు, గురుస్వాములు కోన దామోదర్ రావు, వంకాయలపాటి వెంకట నాగేశ్వరరావు, వంకాయలపాటి నాగేశ్వరరావు, బత్తుల శ్రీనివాసరావు, చెరుపల్లి శ్రీధర్, వలిశెట్టి శ్రీనివాసరావు, పసుపులేటి నాగేంద్ర శ్రీనివాసరావు, మైనీడి జగన్ మోహన్ రావు తదితరులు పాల్గొన్నారు.

# జమలాపురంలో అర్బన్ పార్క్ కోసం స్థల పరిశీలన



**వుయ్యూరు శ్రీనివాసరావు, నవభూమి ప్రతినిధి- ఎర్రుపాలెం నవంబర్ 2 :** మండల పరిధిలోని జమలాపురం గ్రామంలో టూరిజం డవలెప్మెంట్,అర్బన్ పార్క్ కొరకు అటవి భూములను డిఎఫ్ఓ సిద్ధార్ద్ విక్రమ్ సింగ్ ఫారెస్ట్ సిబ్బందితో కలిసి శనివారం పరిశీలించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గతంలో రెవిన్యూ భూములు కూడా అటవీ భూములలో కలిసి ఉన్నాయని సర్వే నిర్వహించి అటవీ భూములకు సరిహద్దు నిర్ణయిస్తామన్నారు. డిప్యూటీ ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క ఆదేశాలు మేరకు అటవీశాఖ ఆధ్వర్యంలో షుమారు 5 కోట్ల రూపాయలతో జమలాపురం గ్రామంలో పర్యాటక ప్రాంతం అభివృద్ధికి రూపకల్పన చేస్తున్నట్లు తెలిపారు. పర్యాటక అబివృద్ధితో ఈ ప్రాంతం రూపురేఖలు మారతాయని,ఉద్యోగ, వ్యాపార ఉపాధి పెరుగుతుందని తెలిపారు. జమలాపురం గ్రామ సరిహద్దులు,ప్రజల నాగరికత,పర్యాటక అభివృద్ధి ఆవశ్యకత, జమలాపురం ఆలయ చరిత్ర తదితర అంశాలను, గతంలో తన విజ్ఞప్తి మేరకు రెవెన్యూ,ఫారెస్ట్ శాఖల ఆధ్వర్యంలో జాయింట్ సర్వే నిర్వహించారని ఇప్పటివరకు దాని తాలూకా సర్వే రిపోర్ట్ అందించలేదని ఎర్రుపాలెం సొసైటీ అధ్యక్షులు మూల్పూరి శ్రీనివాసరావు ఆయనకు వివరించారు.జమలా పురం గ్రామ రెవెన్యూ పరిధిలో గల సర్వే నెంబర్ 9లో గతంలో 13 మంది ఎస్సీ,ఎస్టీ నిరుపేదలకు ప్రభుత్వం భూముల్ని పంచిందని,ఆ పేదల వద్ద భూమిని తీసుకుంటే మరల వేరేచోట వారికి భూమిని కేటాయించాలని శ్రీనివాసరావు విజ్ఞప్తి చేశారు.ఈ కార్యక్రమంలో ఎఫ్డివో మంజుల,ఎఫ్ఆర్వో బి శ్రీనివాసరెడ్డి భీమవరం సెక్షన్ యు సురేష్, బుచ్చిరెడ్డిపాలెం బీట్ బి నాగేశ్వరరావు,అటవీశాఖ సిబ్బంది పాల్గొన్నారు.

## నవంబర్ 5న నిర్వహించే ప్రజాభిప్రాయ సేకరణకు హాజరై అభిప్రాయాలు తెలపాలి

### జిల్లా మైనార్టీ సంక్షేమ అధికారి కే. సత్యనారాయణ

### 5న ఖమ్మం కలెక్టరేట్‌లో బిసి కమిషన్ ప్రతినిధుల బృందంచే ప్రజాభిప్రాయ సేకరణ

**ఖమ్మం, కలెక్టరేట్, నవభూమి, నవంబర్ 2:** నవంబర్ 5న ఉదయం 10 గంటల నుండి సాయంత్రం 4 గంటల వరకు ఖమ్మం కలెక్టరేట్ సమావేశ మందిరంలో బిసి కమీషన్ ప్రతినిధుల బృందంచే నిర్వహించు ప్రజాభిప్రాయ సేకరణలో ఉమ్మడి ఖమ్మం జిల్లాలోని మైనార్టీ మత గురువులు, మేధావులు, విద్యావేత్తలు, సామాజిక కార్యకర్తలు, ఎన్జీవో ప్రతినిధులు, ప్రజలు పాల్గొని తమ అభిప్రాయాలను తెలపాలని జిల్లా మైనార్టీ సంక్షేమాధికారి కే. సత్య నారాయణ శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. అభిప్రాయాలు తెలియజేయాలనుకునే వారు రాతపూర్వక సమర్పణలు, అభ్యర్ధనలను ధృవీకరణ అఫిడవిట్ రూపంలో ఆరు సెట్లను ఇవ్వాల్సి ఉంటుందని, ఇతర వివరాల కొరకు జిల్లా బీసీ సంక్షేమ అధికారి కార్యాలయం (ఎస్ –30), జిల్లా మైనార్టీ సంక్షేమ శాఖ అధికారి (ఎస్ –29) కార్యాలయాల్లో సంప్రదించాలని జిల్లా మైనారిటీ సంక్షేమ అధికారి ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

## తెలంగాణ శాసనసభ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్‌ను కలిసి దీపావళి శుభాకాంక్షలు తెలిపిన మోమిన్ పేట మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు

**మోమిన్‌పేట-నవభూమి ప్రతినిధి-** శాసనసభ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ విదేశీ పర్యటనకు వెళుతున్న సందర్భంగా మోమిన్ పేట మండల కాంగ్రెస్ నాయకులు ఆయనకు మర్యాదపూర్వకంగా కలిసి దీపావళి శుభాకాంక్షలు తెలిపారు అదే విధంగా విదేశీ పర్యటనకు వెళుతున్న సందర్భంగా విదేశీ పర్యటన విజయవంతంగా పూర్తి చేసుకోవాలని జిల్లా కాంగ్రెస్ పార్టీ నాయకులు వేమారెడ్డి మండల కాంగ్రెస్ పార్టీ నాయకుడు బాబు ఆయనకు శు భాకాంక్షలు తెలిపారు ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు

### మామిడిగుండాల ఏరియాలో ఐటిడిఏ పిఓ రాహుల్ పర్యటన

## త్రిఫేస్ విద్యుత్ సౌకర్యం కల్పించాలని రైతుల వేడుకోలు





**ఇల్లెందు నవంబర్ 2 నవభూమి ప్రతినిధి:** గిరిజన రైతులు వర్షాధార పంటలపై ఆధారపడి పంటలు పండించుచున్న మారుమూల గిరిజన గ్రామాలకు త్రీఫేస్ విద్యుత్ సౌకర్యం సరిగా లేక పంటలు పండించుకోవాలంటే వర్షాధార పంటల పైనే ఆధారపడి పంటలు పండించుకుంటున్నామని, పంట పొలాలకు విద్యుత్ సౌకర్యం కల్పిస్తే రెండు పంటలు పండించుకొని వ్యవసాయం అభివృద్ధి పరచుకొని మా కుటుంబాలను పోషించుకుంటామని మామిడి గుండాల గిరిజన రైతులు తన దృష్టికి తీసుకొని వచ్చారని ఐటీడీఏ ప్రాజెక్టు అధికారి బి.రాహుల్ అన్నారు. శనివారం నాడు ఇల్లందు మండలంలోని మామిడి గుండాల గ్రామంలోని పంట పొలాలను ఫారెస్ట్ అధికారులు, విద్యుత్ శాఖ అధికారులుతో కలిసి ఆయన స్వయంగా పరిశీలించారు. ముందుగా గిరిజనుల పంట పొలాలకు కరెంటు సౌకర్యం కల్పించడానికి ఏం ఆటంకాలు ఉన్నాయని ఫారెస్ట్ అధికారులను, విద్యుత్ శాఖ అధికారులను, గ్రామంలోని గిరిజన రైతులను అడిగి తెలుసుకున్నారు. గిరిజనుల పంట పొలాలకు కరెంటు లైన్ వేయాలంటే కొంత ఫారెస్ట్ భూమి ఆటంకంగా ఉందని, కరెంటు లైన్ వేయడానికి 25 స్తంభాలు వేయవలసి ఉంటుందని, అందుకు ఫారెస్ట్ అధికారులు అభ్యంతరం తెలుపుతున్నారని విద్యుత్ శాఖ అధికారులు, రైతులు పిఓ దృష్టికి తీసుకువచ్చారు. ఫారెస్టు దగ్గరలో ఉన్న ఈ భూములకు కరెంటు సరఫరా ఇస్తే అడవి జంతువులకు హాని కలగవచ్చని, ఎందుకంటే పంట పొలాలను అడవి పందులు, అడవి గేదెలు ఇతర జంతువులు నాశనం చేస్తాయని, పొలాల చుట్టూ కరెంట్ తీగలతో కంచె అమర్చే అవకాశం ఉందని అందుకే కరెంట్ లైన్ ఇవ్వడానికి మొగ్గు చూపడం లేదని ఫారెస్ట్ అధికారులు పిఓ దృష్టికి తీసుకువచ్చారు. ఇరువురి వాదనలు విన్న తర్వాత ఫారెస్ట్ కు ఆటంకం కలగకుండా గిరిజన రైతులకు కరెంటు సౌకర్యం కల్పిస్తే మోటార్లు బిగించుకొని రెండు పంటలు పండించుకుంటారని, అందుకు ఎవరికీ నష్టం జరగకుండా ఫారెస్ట్ అధికారులు, విద్యుత్ శాఖ అధికారులు, రైతుల సమక్షంలో రెవెన్యూ భూములను మినహాయించి పొడుపట్టాలు అందించిన గిరిజన రైతులకు చెందిన భూములకు మాత్రమే ప్రతిపాదనలు తయారు చేయాలని ఆయన ఫారెస్ట్, విద్యుత్ శాఖ అధికారులకు ఆయన సూచించారు. పోడు పట్టా ఉన్న గిరిజన రైతులకు మాత్రమే కరెంటు సౌకర్యం కల్పించాలని, గిరిజనేతరులు ఎవరైనా ఉంటే వారికి కరెంటు సౌకర్యం కల్పించడం జరగదని అన్నారు. ఫారెస్ట్ అధికారులు ప్రత్యేక శ్రద్ధ తీసుకొని మారుమూల అటవీ ప్రాంతాలకు దగ్గర ఉన్న గిరిజన రైతుల దుస్థితిని అర్థం చేసుకొని అడవి నష్టపోకుండా మరియు జంతువులకు హాని కలగకుండా, కరెంట్ సరఫరా చేసే వెసులుబాటు కల్పించుకోవాలని ఆయన అన్నారు. అంతకుముందు గిరిజన రైతులతో మాట్లాడుతూ గిరిజన రైతులు ఆర్గానిక్ వ్యవసాయంపై దృష్టి పెట్టి తక్కువ పెట్టుబడితో ఎక్కువ దిగుబడులు వచ్చే పంటలను వేసుకోవాలని, పామ్ ఆయిల్ పంటలు, పండ్లతోటలు, మునగ చెట్లు, చేపల చెరువులు ఏర్పాటు చేసుకొని అధిక రాబడి సంపాదించుకునే విధంగా రైతులందరూ సమిష్టి కృషితో వ్యవసాయం చేసుకోవాలని ఆయన అన్నారు. మధ్య దళారులను ఎవరిని నమ్మకుండా నేరుగా రైతులు తాము పండించిన పంటలను ప్రభుత్వం వారు సూచించిన కొనుగోలు కేంద్రాల వద్దనే అమ్మకాలు జరపాలని అన్నారు. అటవీ ప్రాంతానికి దగ్గరగా ఉన్న గిరిజన గ్రామాలలోని గిరిజనులు అటవీ ఫలాలను ముఖ్యంగా ఇప్పపువ్వు సేకరణ లాంటివి సేకరిస్తే ఐటీడీఏ ద్వారా కొనుగోలు చేసి గిరిజనులకు ఆర్థికంగా వెసులుబాటు కల్పిస్తామని, 41 మంది గిరిజన రైతుల పొలాలకు దాదాపు 38 కరెంటు పోల్స్ ఏర్పాట్లు చేయవలసి ఉన్నదని ఆయన అన్నారు. గిరిజన రైతుల కరెంటు కు సంబంధించిన సమస్యను త్వరలో ఫారెస్ట్ అధికారులతో సంప్రదించి ఎవరికి ఇబ్బందులు కలగకుండా కరెంటు లైన్ ఇప్పించడానికి కృషి చేస్తానని ఆయన రైతులకు హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో డి టి ఆర్ ఓ ఎఫ్ ఆర్ లక్ష్మీనారాయణ, ఏపీవో పవర్ ఏ ఈ మునీర్ పాషా, ఎఫ్ ఆర్ ఓ సురేష్, విద్యుత్ శాఖ ఏడి కోటేశ్వరరావు, సిబ్బంది,గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## ఉత్తరకాండంలో మూడో గట్టు మూలం కోసం కొనసాగుతున్న పరిశోధన

- హిమాలయాల్లో కటార్మల్ పూర్వ దేవాలయం 3వ గొట్టు రాజు కాటూరుడు కొడుకు ఇరమరాజు కట్టించిందని నిర్ధారణ
- పరిశోధన సభ్యులు అనారోగ్యం పాలైన సరైన రవాణా సౌకర్యం లేకున్నా ఆపని ప్రయాణం





**గుండాల నవంబర్ 2 పూకె రామకృష్ణ /నవభూమి ప్రతినిధి:** సమ్మక్క సారలమ్మ ఆర్కియాలజీ, ఇండిజినస్ ఇన్స్టిట్యూట్ ఉత్తరఖండ్ లో జరుపుతున్న పరిశోధనలో భాగంగా శనివారం భారత పురావస్తు శాఖ ఆధీనంలో ఉన్న ఆల్మోరా జిల్లాలోని కటర్మల్ సూర్యదేవాలయాన్ని క్షేత్ర పరిశీలన చేయటం జరిగింది. రుద్ర ప్రయాగ్ జిల్లా నుండి కర్ణ ప్రయాక్ కి చేరుకుని రాత్రి బస చేసిన బృందం ఉదయం పూట ఉత్తరాఖండ్ బస్ సర్వీస్ ద్వారా 150 కిలోమీటర్లు హిమాలయాల్లో ప్రయాణించి చేరుకోవడం జరిగింది. ఈ పరిశోధనలో చాలా స్పష్టంగా ఇది మూడో గోట్టు కాటూరుడు పరిపాలన చేసిన క్రమంలో ఏర్పాటు చేసిన గుడిగా నిర్ధారించడానికి బలమైన కారణాలు ప్రస్తుతం మనం గూగుల్లో చూసినా గాని కాటురియా టెంపుల్ గానే నేటికి పిలువబడుతుంది కాటూరియా రాజ్య పరిపాల చేసిన క్రమంలో ఈ సూర్య దేవాలయాలని నిర్మించినట్టు చెప్తున్నారు. సూర్యుని యొక్క శక్తి మానవ శరీరం కి అవసరం ఆమె శాస్త్రీయ అర్థం ఈ ఆలయం ఇస్తుంది అన్నారు. అందులో గుడ్డ తో కాటూరుడు మూలం మాత్రం కప్పబడి ఉంది. ఈ పేరును విశ్లేషణ చేసిన గాని కటర్మల్ అనగా కాటా ఇరుమల్ అని అనగా కాటూరుడు అతని కొడుకు ఇరమరాజు పేరు మీద పేరు వచ్చింది. చాలా స్పష్టంగా ఇది మూడోగుట్టు మూలమనేది ఇక్కడే అర్థమైపోతుంది పక్కన ఉన్న చుట్టూ ఉన్న దేవుళ్ళు మూడో గోట్టుకు సంబంధించిన ఇరమరాజు భార్య సింగల్ ధర్మం నార వేప చెక్కతో చేయబడిన బొమ్మ రూపంలో ఉంది. మూడో గోట్టు తండ్రి కాటూరుడు కాటం బొయిరాలు వారికి పుట్టిన ముగ్గురు కొడుకులు తారామచ్చుడు( ఇర్మరాజు) మడకం వంశం తార బోర్రడు( కటూరుడు) వేల్పు కు పెద్ద పూనేమ్ వంశం" తార చిక్కడు (పిడగ రాజు) తాటి వంశం వారి భార్యలు బొమ్మల రూపంలో ఉన్నారు, పక్కన కుడి నుంచి ఎడమచే తెలియజేసే కోయలిపీలో నెంబర్ 6 స్పష్టంగా వేయబడి ఉంది. ఈ గుడి నిర్మాణం యొక్క తేదీని కూడా లిఖించారు. చాలా స్పష్టంగా ఈ పూర్వ గుడి గోడలపై త్రిభుజాకారం సింబల్ ఉంటుంది దాని యొక్క అర్థం హిమాలయ పర్వతాలు అనేటివి త్రిభుజాకారంలో ఉంటాయి కాబట్టి ఆ భూమిని పరిపాలించే రాజ్య సింబల్గా నాటి కోయరాజులు నిర్ధారించడం జరిగింది. ప్రస్తుతం ఉత్తరకాండలో కూడా త్రిభుజాకారాన్ని నేటికి దైవంగానే భావిస్తున్నారు. ఇదే త్రిభుజాకారం మన వేల్పు జాతర పడగలలో కూడా స్పష్టంగా కనిపిస్తుంది. కానీ కోయ రాజ్యం కోల్పోయిన తర్వాత ఆ తేదీని తీసి వేసిన గుర్తులు కూడా కనిపించాయి. చుట్టూరా బెరంబోయిన గోత్రం సంబంధించిన నెలవంక సింబల్, రాయి బండాన్ని గోత్రాన్ని తెలియజేసే ఐదవ గోట్టు చక్రం మరియు ఏడవగొట్టు బొట్టు నెలవంక 7 బండరాళ్ల ఇటుక వరస ఇలా మూడు నుంచి ఏడు గొట్లకు సంబంధించిన ప్రతి ఒక్కరి వేల్ప మూలం ఆ గుడిలో పూజించబడిన మూలం ఇక్కడ స్పష్టంగా కనిపించింది. ఇక్కడ రాజ్య పరిపాలన చేసినం కనుకనే రాజ్యాలు ఓడిపోయిన తర్వాత ఆ గుడిలో నుంచి మన వేల్పు మూలాలను తీసుకొని గోదావరి పరివాహక ప్రాంతంలోకి వలస వచ్చిన వారము ఈ రోజున కోయలుగా మారినాము అందుకే మన వేల్పు జాతర్ల పేర్లు చివరన రాజు అనే ఉంటుంది అందుకే కోయరాజులుగా చరిత్రలో నిలిచాము మన దాదలు కూడా కోయ రాజులం బిడ్డ అన్న మన్ చరిత్ర తెలియక పట్టించుకోవడం లేదు దీనిని మనం అర్థం చేసుకొని మన చరిత్రను మనం బ్రతికించుకోవలసిన అవసరం ఉందని మా పరిశోధన బృందం ఈ ప్రాంతం అనువైన ప్రాంతం కాకున్నా, ఇక్కడ ఆహార సదుపాయం సరిగా లేకున్నా, రాత్రి సమయం లో ప్రయాణం నిషేధం ఉన్న, వాహనాల మార్పిడి కూడా చేస్తూ, అనేకమంది పరిశోధన సభ్యులు అనారోగ్య బారిన పడుతున్న, వాంతులు జ్వరం లాంటి సమస్యలు ఉన్న పరిశోధన మాత్రం ఆపకుండా మూడో గోట్టు మూలం కోసం కొనసాగిస్తున్నాం అని పరిశోధన కేంద్రం డైరెక్టర్ కాక నర్సింగరావు జాయింట్ డైరెక్టర్ బుగ్గ కోటేశ్వరరావు, అడ్వైసర్ సోడే శ్రీరాములు తెలిపారు ఈ పరిశోధన బృందం లో ఇర్ప. ప్రబకర్, పాయం పూర్ణ చంద్రరావు, కుంజ కృష్ణ ప్రసాద్, చర్ప.రాజు, శివ, కొమరం ధనలక్ష్మి, కాక నవ్య, లు పాల్గొన్నారు

# అత్యంత భక్తి శ్రద్ధలతో క్రైస్తవుల సమాధుల పండుగ





**ఇల్లెందు టౌన్ నవంబర్ 2 నవభూమి ప్రతినిధి:** ఇల్లెందు స్థానిక సిఎస్ఐ చర్చ్ ఆధ్వర్యంలో కొత్త బస్టాండ్ దగ్గర్లోని సమాధుల వనంలో శనివారం నాడు ఈ లోకం విడిచి పరలోకానికి వెళ్లిన వారి వారికుటుంబ సభ్యుల బంధువులు సమాధులను అలంకరించి కొవ్వొత్తులను వెలిగించి ప్రత్యేక ప్రార్థనలు చేయటం జరిపినారు. సాయంత్రం పట్నంలోని కొత్త బస్టాండ్ ప్రాంతంలోని గల సమాధుల వద్ద సి ఎస్ ఐ చర్చ్ ఆధ్వర్యంలో క్రైస్తవు ల సమాధులను విద్యుత్ దీపాలతో, కొవ్వొత్తులతో అలంకరించి ప్రత్యేక ప్రార్ధనలు, భక్తి గీతాలు ఆలపించారు. ఇల్లందు పట్నంలోనే పలువురు ప్రముఖులు హాజరై పరలోకానికి వెళ్లిన వారి ఆత్మలకు శాంతి చేకూరాలని ప్రార్ధనలు చేశారు. సమాధులను వివిధ రకాల పూలతో అలంకరించి, కొవ్వొత్తులను వెలిగించి తీర్చిదిద్దారు. కార్యక్రమంలో సిఎస్ఐ చర్చ్ పా స్టే ట్ చైర్మన్ రెవరెండ్ జాన్ బాబురావు, శ్రీమతి రెవరెండ్ వీరామని అమ్మగారు, ఆధ్వర్యంలో పండుగ వేడుకలు జరిగాయి. ఈ కార్యక్రమంలో సంఘ , సభ్యులు, కమిటీ సభ్యులు, యూత్ సభ్యులు, స్త్రీలు అనేకమంది పాల్గొన్నారు.

హైకోర్టు ఉత్తర్వులను అమలు పరచాలి

# ఎస్టీఓకు రిటైర్డ్ ఉద్యోగుల సంఘం వినతి

**సత్తుపల్లి, నవభూమి, నవంబర్ 2 :** కమ్యుటెడ్ వేల్యూ ఆఫ్ పెన్షన్ అమలు విషయంలో హైకోర్టుకు వెళ్ళి అనుకూల ఉత్తర్వులు పొందిన వారికి ట్రెజరీ అధికారులు మినహాయింపు ఇవ్వాలని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ పెన్షనర్ల సంఘం విజ్ఞప్తి చేసింది. శనివారం సత్తుపల్లిలో ఎస్టీఓ ఎల్లయ్యను కలసి కోర్టు ఉత్తర్వుల అమలు కొరకు వినతి పత్రాన్ని అందచేసారు. ఉద్యోగ విరమణ తరువాత పొందిన కమ్యుటేషన్ మొత్తాన్ని ఇప్పటివరకు ప్రభుత్వ ఉత్తర్వుల ప్రకారం పెన్షనర్ రిటైరైన తరువాత 15 సంవత్సరాలు సమాన మొత్తాలలో ప్రభుత్వానికి తిరిగి చెల్లించే వారు. పెరిగిన వడ్డీ రెట్ల ప్రకారం పెన్షనర్లు తిరిగి అధిక మొత్తంలో చెల్లించ వలసి వస్తుండటంతో వారంతా హైకోర్టును ఆశ్రయించారు. వీరికి అనుకూలంగా కోర్టు 12 సంవత్సరాల 4నెలల వరకే కమ్యుటెడ్ వేల్యూ ఆప్ పెన్షన్(సివిపి) మినహాయించాలని ఉత్తర్వులు ఇచ్చిందన్నారు. ఖమ్మం జిల్లా నుండి 71మంది హైకోర్టు అనుకూల ఉత్తర్వులు పొందగా వీరిలో సత్తుపల్లి ప్రాంత పెన్షనర్లు 7గురు ఉన్నారన్నారు. వారికి హైకోర్టు ఇచ్చిన సివిపి మినహాయింపును తక్షణమే అమలు పరచాలని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విశ్రాంత ఉద్యోగుల సంఘం సత్తుపల్లి యూనిట్ అధ్యక్ష,ప్రధాన కార్యదర్శులు కేశవరెడ్డి, బద్రుద్దీన్ లతోపాటు ఏయస్. ప్రకాశరావు, సత్యనారాయణ, బొడేపూడి బాబు ,జయరాజు,వెంకట నారాయణ తదితరులు కోరుతూ వినతి పత్రం అందించారు.



# సీహెచ్‌పీల సామర్థ్యం 100 మిలియన్ టన్నులకు పెంచాలి

- ఏడాదిలోగా మరో మూడు సీహెచ్‌పీల ప్రారంభం
- 2 లక్షలకు క్యూబిక్ మీటర్ల ఓబి తొలగించాలి
- సిహెచ్‌పీల,భారీ యంత్రాల సమీక్షలలో
- సింగరేణి సీఎండీ బలరామ్




**కొత్తగూడెం నవంబర్ 2 నవభూమి ప్రతినిధి:** బొగ్గు రవాణాలో కీలక పాత్ర పోషిస్తున్న కోల్ హ్యాండ్లింగ్ ప్లాంట్లు(సి హెచ్ పి) మరింత సమర్ధంగా పనిచేయాలని, ప్రస్తుత 80 మిలియన్ టన్నుల బొగ్గు రవాణా సామర్థ్యాన్ని 100 మిలియన్ టన్నులకు చేరే దిశగా కృషి జరపాలని సింగరేణి సీఎం డి ఎన్ .బలరాం ఆదేశించారు. శనివారం హైదరాబాద్ సింగరేణి భవన్ లో జరిగిన సీ హెచ్ పీ లు, భారీ యంత్రాల పనితీరు పై లోతుగా సమీక్ష జరిపారు. సింగరేణి సంస్థ రానున్న కాలంలో 100 మిలియన్ టన్నుల బొగ్గు ఉత్పత్తి లక్ష్యాన్ని చేరుకోనుంది కనుక సీ హెచ్ పీ ల సామర్థ్యాన్ని కూడా క్రమంగా పెంచాల్సి ఉందన్నారు. ప్రస్తుతం సింగరేణి వ్యాప్తంగా 11 భారీ సీ హెచ్ పీ లు ఉన్నాయని, వీటికి అదనంగా మరో 2 సీ హెచ్ పీ లు, ఒక సైడింగ్ ఏడాదిలోగా అందుబాటులోకి రానున్నాయన్నారు. 5 మిలియన్ టన్నుల సామర్థ్యంతో రామగుండం-2 ఏరియాలో జీడీకే-6 సీ హెచ్ పీ ని, ఈ ఏడాది ప్రారంభం కానున్న కొత్తగూడెం వీకే ఓపెన్ కాస్ట్ గనికి అనుబంధంగా 6 మిలియన్ టన్నుల సామర్థ్యంతో సీ హెచ్ పీ ని, మందమర్రి ఏరియాలో 2 మిలియన్ టన్నుల సామర్థ్యం గల కేకే-1 రైల్వే వార్ఫ్ లోడింగ్ సైడింగ్ ని నిర్మించనున్నామని, కనుక ఈ నిర్మాణాలు వేగవంతంగా పూర్తి చేయించాలని అధికారుల్ని ఆదేశించారు. బొగ్గు ఉత్పత్తితో పాటు బొగ్గు రవాణా కూడా చాలా కీలకం కనుక బొగ్గు లోడింగ్ కోసం వచ్చిన రేకులను వెంటవెంటనే నింపి పంపించాలని, జాప్యం వలన పెనాల్టీలు పడే అవకాశం ఉందన్నారు.కనుక మరింత చురుకుగా లోడింగ్ జరపాలన్నారు. సింగరేణి వ్యాప్తంగా ఉన్న కంపెనీ భారీ యంత్రాలతో ప్రస్తుతం రోజుకు 1.6 లక్షల క్యూబిక్ మీటర్ల ఓవర్ బర్డెన్ మాత్రమే తొలగిస్తున్నామని, యంత్రాలను పూర్తి పనిగంటలు వినియోగించి రోజుకు కనీసం 2.00 లక్షల క్యూబిక్ మీటర్ల ఓవర్ బర్డెన్ తొలగించాలని ఆయన స్పష్టం చేశారు. ప్రస్తుతం భారీ యంత్రాల వినియోగం 13 నుండి 14 గంటలు మాత్రమే ఉందని, దీనిని ఖచ్చితంగా 20 గంటలకు పెంచాలని అప్పుడే లక్ష్యాలు సాధించగలమన్నారు. సాయంత్రం పూట ఆయన సింగరేణి థర్మల్ విద్యుత్ కేంద్రం పనితీరు పైన మరియు సోలార్ విద్యుత్ ప్లాంట్ల పనితీరు ,కొత్త ప్లాంట్ల ఏర్పాటుపై సమీక్షించారు.

పై సమావేశంలో ఆయనతో పాటు డైరెక్టర్ (ఇ అండ్ ఎం ఆపరేషన్స్) డి.సత్యనారాయణ రావు, డైరెక్టర్ (పి పి అండ్ పర్సనల్) జి వెంకటేశ్వర్ రెడ్డి, జనరల్ మేనేజర్ ( కోఆర్డినేషన్) ఎస్.డి.ఎం. సుభాని, జనరల్ మేనేజర్ (సిపిపి) మనోహర్, జీఎం (మార్కెటింగ్ ) రవి ప్రసాద్, జనరల్ మేనేజర్ ఫైనాన్స్ ఎం సుబ్బారావు, జీఎం మెటీరియల్ ప్రొక్యూర్మెంట్ మల్లెల సుబ్బారావు, జి ఎం (ఓసిపీ లు) డి వి ఎస్ సూర్యనారాయణ రాజు, జి ఎం, ( సి హెచ్ పి లు) ఎం. తిరుమల రావు తదితరులు పాల్గొన్నారు.

# మార్చి 2025 నాటికి నరేగా కింద మంజూరు చేసిన పనులు పూర్తి చేయాలి

- రాష్ట్ర పంచాయతీ రాజ్, గ్రామీణాభివృద్ధి శాఖ మంత్రి ధనసరి అనసూయ (సీతక్క)
- పొలం బాటలు కింద అవసరమైన రోడ్డు నిర్మాణ పనులు చేపట్టాలి
- నరేగా పనులు, ఇందిరా మహిళా శక్తి, రోడ్డు నిర్మాణ పనులు మొదలగు అంశాల పై వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించిన మంత్రి








**ఖమ్మం, నవభూమి బ్యూరో, నవంబర్ 2:** మార్చి 2025 నాటికి నరేగా క్రింద మంజూరు చేసిన పనులు పూర్తి చేయాలని రాష్ట్ర పంచాయతీ రాజ్, గ్రామీణాభివృద్ధి శాఖ మంత్రి ధనసరి అనసూయ (సీతక్క) అన్నారు. శనివారం మంత్రి, హైదరాబాద్ లోని సచివాలయం నుంచి నరేగా పనులు, ఇందిరా మహిళా శక్తి, రోడ్డు నిర్మాణ పనులు పై రాష్ట్ర స్థాయి ఉన్నతాధికారులతో కలిసి అన్ని జిల్లాల కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ, గ్రామీణ ఉపాధి హామీ పనుల క్రింద మంజూరైన పనులు గ్రామాలలో త్వరగా పూర్తయ్యే విధంగా అధికారులు చర్యలు తీసుకోవాలని అన్నారు. గ్రామాలలో రోడ్ల నిర్మాణం, ఇంకుడు గుంతల నిర్మాణం, మౌళిక వసతుల కల్పన కోసం మంజూరు చేసిన నిధులను మార్చి, 2025 లోపు ఖర్చు చేయాలని మంత్రి అన్నారు. మహిళలు ఆర్థికంగా స్థిరపడేందుకు ఇందిరా మహిళా శక్తి కార్యక్రమం క్రింద ప్రభుత్వం వడ్డీ లేని రుణాలను అందిస్తూ 17 రకాల వ్యాపార యూనిట్ల ఏర్పాటులో అవసరమైన సహాయ, సహకారాలు అందజేస్తున్నామని తెలిపారు. గ్రామాలలో ప్రతి ఇంటిలో టాయిలెట్ ఉండే విధంగా చూడాలని, నూతనంగా నిర్మాణం అవుతున్న ఇండ్లను గుర్తించి అక్కడ స్వచ్ఛ భారత్ మిషన్ క్రింద టాయిలెట్లు నిర్మించాలని మంత్రి అధికారులను ఆదేశించారు. గ్రామాలలో అవసరమైన చోట సామూహిక టాయిలెట్ల నిర్మాణం చేపట్టాలని అన్నారు. రాబోయే 4 నెలలో చేపట్టే పనులకు పక్కా ప్రణాళిక తయారు చేయాలని సూచించారు. గ్రామాలలో అవసరమైన చోట చిన్న, చిన్న చెక్ డ్యాం నిర్మించాలని, మనం చేసే పనులు నలుగురికి ఉపయోగపడాలని అన్నారు. ప్రజలను భాగస్వామ్యం చేస్తూ పనులు చేపట్టాలని, గ్రామ సభలను ఏర్పాటు చేసి అభివృద్ధి పనుల ప్రాధాన్యత క్రమంలో నిర్దేశించుకుని చేపట్టాలని మంత్రి అధికారులను ఆదేశించారు. గ్రామంలో వ్యవసాయ పొలాలకు అవసరమైన రోడ్డు నిర్మాణ పనులను పొలం బాటలు కార్యక్రమం కింద చేపట్టాలని, అవసరమైన మొక్కలు నర్సరీలో పెంచాలని అన్నారు. ఈ వీడియో సమావేశంలో డిఆర్డీవో సన్యాసయ్య, అడిషనల్ డిఆర్డీవో శిరీష, అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

నవభూమి



## పశువులకు గర్భకోష శిబిరం



**ములకలపల్లి నవంబర్ 2 నవభూమి:** ములకలపల్లి మండలం జగన్నాధపురం గ్రామ పంచాయతీ పరిధిలో నర్సాపురం గ్రామం లో శనివారం నాడు వైరా పశు గానాభివృద్ధి సంస్థ ఆధ్వర్యంలో గర్భకోశ చికిత్స శిబిరం నిర్వహించారు. ఈ శిబిరం లో 25 దూడలు,100 పశువులు తీసుకొని రాగ ములకలపల్లి మండల పశు వైద్యులు డాక్టర్ పి రామకృష్ణ వాటికి గర్భకోశ చికిత్సలు నిర్వహించదం జరిగింది. అనంతరం పాడి రైతులకు పశువులకు సంబంధించిన వ్యాధి నిరోధక మందులు పంపిణి చేశారు. ఈ సందర్భంగా రైతులకు జబ్బుల నివారణ పాడి పశువుల పెంపకంలో మెలుకువలు తీసుకోవాల్సిన జాగ్రత్తలు గురించి రైతులకు అవగాహనా కల్పించడం జరిగింది. ఈ కార్యక్రమంలో వైరా సూపర్ వైజర్ చెన్నయ్య, గోపాల మిత్రలు రాజేందర్ ప్రసాద్ మడకం నరేష్, పాగి చిలకరావు, కీసరి రాముడు తేజావత్ సతీష్, జీవ ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

## కల్వరి గ్రేస్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో విద్యార్థులకు సామాగ్రి పంపిణీ

**కామేపల్లి, నవభూమి,నవంబర్ 2 :** కామేపల్లి మండలం పింజర మడుగు గ్రామంలో కామేపల్లి కల్వరి గ్రేస్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో విద్యార్థులకు స్కూల్ బ్యాగులు, ఇతర సామాగ్రిని పంపిణీ చేశారు. ట్రస్ట్ చైర్మన్ ఎన్నమాల శ్యాంసుందర్, కోశాధికారి ఏ. ప్రనూష విద్యార్థులకు వాటిని పంపిణీ చేశారు. విద్యార్థులు విద్యారంగంలో రాణించి ముందుకు సాగాలని బావి జీవితాన్ని బంగారుమయం చేసుకోవాలని కోరారు. ప్రాథమిక దశ నుండే మంచి అలవాట్లను కలిగి ఉండాలని కోరారు. రాబోవు రోజుల్లో మరిన్ని సేవా కార్యక్రమాలను కల్వరి గ్రేస్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో నిర్వహించడం జరుగుతుందని ఈ సందర్భంగా స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో సాతు నూరి దావీదు , నెల్లూరు కోటయ్య, కే. వర్ధన్, జి. మోషే, కే.విజయ్, వి. ప్రవీణ్, గోపి, పార్థు తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్ర స్థాయి ఈత పోటీల్లో కొత్తగూడెం యువకుల ప్రతిభ

### సాయి శ్రీవాత్సవ్ కి మూడు, నాగచైతన్యకు రెండు పతకాలు

**కొత్తగూడెం నవంబర్ 2 నవభూమి ప్రతినిధి:** స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో నిర్వహించే రాష్ట్రస్థాయి ఈత పోటీల్లో కొత్తగూడెం యువకులు ప్రతిభ చాటారు. శనివారం హైదరాబాదులోని జియాన్ స్పోర్ట్స్ అకాడమీలో నిర్వహించిన రాష్ట్ర స్థాయి ఈత పోటీల్లో కొత్తగూడెం యువకులు ఐదు పతకాలు సాధించారు. నవభారత్ పబ్లిక్ స్కూల్లో విద్యానభ్యసిస్తున్న కొట్టే సాయి శ్రీ వాత్సావ్ మూడు కాంస్య పథకాలు, బండారి నాగ చైతన్య రెండు కాంస్య పతకాలు సాధించారు. సాయి శ్రీ వాత్సవ్ 50 మీటర్స్ ఫ్రీ స్టయిల్ , 50 మీటర్ బ్రెస్ట్ స్ట్రోక్, 200 మీటర్ బ్రెస్ట్ స్ట్రోక్ లో పతకాలు సాధించగా, నాగచైతన్య 400 మీటర్స్ ఐ. ఎం , 200 మీటర్స్ ఫ్రీ స్టైల్ లో పతకాలు సాధించారు.నవభారత్ పబ్లిక్ స్కూల్ పాఠశాల ప్రిన్సిపల్ ఎం.వి రెడ్డి, స్విమ్మింగ్ కోచ్ లు హనుమంతరాజు, సామ్యూల్, సంధ్య సామంత్ లు విద్యార్థులను అభినందించారు.



## వెంకటేశ్వర స్వామి వారికి ప్రత్యేక పూజలు

**ఎర్రుపాలెం,నవభూమి, నవంబర్ 2 :** తెలంగాణ తిరుపతిగా పేరుపొందిన స్వయంభు జమలాపురం శ్రీ వెంకటేశ్వర స్వామి వారు,అమ్మవార్లు శని వారం ముత్యాల కవచ అలంకారంతో భక్తులకు దర్శనం ఇచ్చారు.ప్రధాన అర్చకులు ఉప్పల శ్రీనివాస్ శర్మ ఆధ్వర్యంలో అర్చకులు తెల్లవారు జామున నుండి సుప్రభాత సేవతోపూజలుప్రారంభించి పంచామృతాలతో సర్వంగాభిషేకం,సహస్ర నామార్చనలు నిర్వహించి భక్తులకు దర్శనం కల్పించారు.కార్తీక మాసం శనివారం కావడంతో వేలాదిగా భక్తులు స్వామి వారిని దర్శించుకున్నారు. శివాలయంలో కార్తీకమాస పూజలు నిర్వహించారు. మహిళా భక్తులు శివాలయం ఎదుట దీపాలను వెలిగించారు. మహిళా భక్తులు పొంగళ్ళు చేసి స్వామివారికి నివేదన చేసి తమ మొక్కులు చెల్లించుకున్నారు.స్వామివారిని దర్శించుకున్న భక్తులకు ఉచిత అన్న దానం నిర్వహించారు. స్వామి వారిని,అలివేలు మంగా,పద్మావతి అమ్మ వార్లను పల్లకి సేవతో నిత్యకళ్యాణం వేదిక వద్దకు భక్తుల గోవింద నామస్మరణల మధ్య తీసుకుని వచ్చి అర్చకులు కురవి సుబ్రహ్మణ్యం శాస్త్రి ఆధ్వర్యంలో అంగరంగ వైభవంగా కళ్యాణం నిర్వహించి,భక్తులకు తీర్థప్రసాదాలను అందించారు.తెలంగాణ ప్రాంతాల నుండి ఆలయానికి రావడానికి బస్సు సౌకర్యాలు పెంచాలని భక్తులు కోరుతున్నారు.ఖమ్మం, మధిర డిపోల నుండి ఆలయానికి శనివారం బస్సులు నడపాలని భక్తులు కోరుతున్నారు.



ఈకార్యక్రమంలో ధర్మకర్త ఉప్పల శ్రీరామచంద్ర మూర్తి,ఈవో జగన్మోహన రావు,సూపర్నెంట్ కె విజయ కుమారి,వేద పండితులు విజయ్ కృష్ణ, అనంత శయనాచార్యులు, అర్చకులుమురళీ మోహన శర్మ,రాజీవ్ శర్మ,సుదర్శన శాస్త్రి,వెంకటరమణ,రఘు రామకృష్ణ శాస్త్రి,చక్రధర్, రామకృష్ణ శాస్త్రి,సిబ్బంది, భక్తులు పాల్గొన్నారు.

## శ్రీ వేంకటేశ్వర సేవా సమితి ఆధ్వర్యంలో కార్తీక మాస నిత్యాన్నదానం ప్రారంభం

వుయ్యూరు శ్రీనివాసరావు, నవభూమి ప్రతినిధి

**ఎర్రుపాలెం,నవభూమి, నవంబర్ 2 :** మండల పరిధిలోని జమలాపురం శ్రీ వెంకటేశ్వర సేవా సమితి ఆధ్వర్యంలో నిర్వహించ నున్న కార్తీక మాస నిత్య అన్నదాన కార్యక్రమాన్ని జమలాపురం గ్రామ వాస్తవ్యులు,ఖమ్మం కెవిన్ఆర్ గ్రానైట్స్ అధినేత తుళ్లూరు కోటేశ్వరరావు నిర్మల కుమారి దంపతులు శనివారం ప్రారంభించారు. జమలాపురం గ్రామంలో శ్రీ వెంకటేశ్వర స్వామి వారి ఆలయానికి అతి సమీపంలోని శ్రీ వెంకటేశ్వర సేవా సమితి ద్వారా నిత్య అన్నదాన కార్యక్రమం కార్తీకమాసం నెల రోజులు అయ్యప్ప లకు,గోవింద స్వాములకు, భవానీలకు ప్రతిరోజు ఆలయానికి వచ్చే భక్తులకు తమవంతుగా ఏర్పాటు చేయనున్నట్లు కోటేశ్వరరావు దంపతులు తెలిపారు.గత కొన్ని సంవత్సరాలుగా దాతల సహకారంతో నిర్వహిస్తున్న అన్నదాన కార్యక్రమానికి దాతలు తమ వంతు సహాయం అందించాలని సేవా సమితి సభ్యులు కోరారు.శనివారం మండలపు శ్రీనివాస్, గిరిజలక్ష్మి దంపతులు, వారి కుమారుడు శ్రీ సాయి సుమంత్ ల వితరణతో అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. వెంకటేశ్వర సేవాసమితి ద్వారా అన్నదానం నిర్వహించదలచుకున్న దాతలు ఎవరైనా ఉంటే ప్రతి రోజూ వారి పేరు మీద భక్తులకు అన్నదానం కార్యక్రమాన్ని నిర్వహిస్తా మని సేవా సమితి సభ్యులు తెలిపారు.ప్రతి రోజూ అన్నం గోవిందం దాతల సహకారంతో అన్నదానం నిర్వహిస్తు న్నామని అన్నం పరబ్రహ్మ స్వరూపం అన్నదానం చేయటం వల్ల ఆ వెంకటేశ్వర స్వామి ఆశీస్సులు వారిపై ఉంటాయన్నారు.ఈ కార్యక్రమంలోసేవా సమితి గౌరవ అధ్యక్షురాలుకొడాలి విజయలక్ష్మి దేవి, అధ్యక్షులు బొబ్బా కృష్ణ ప్రసాద్,ఉపాధ్యక్షులు యిమ్మిడి ఈశ్వర్ చంద్ర విద్యసాగర్,కార్యదర్శి ఎల్ వి నారాయణరెడ్డి, సహాయ కార్యదర్శి చింతా కిషోర్,కోశాధికారి వీరమాచనేని వెంకటకృష్ణ, కాకుమాను లీలాకృష్ణ, మాజీ ఈవో ఏ విష్ణు మూర్తి,ఎస్సై వెంకటేష్, సేవాభక్తులు,గ్రామస్తులు,భక్తులు పాల్గొన్నారు.



## పారదర్శకంగా సమగ్ర కుటుంబ సర్వే జరపాలి

**కారేపల్లి, నవభూమి, నవంబర్2:** రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహించతలపెట్టిన సమగ్ర కుటుంబ ఇంటి సర్వేను పారదర్శకంగా నిర్వహించాలని వైరా నియోజవర్గ నోడల్ ఆఫీసర్ ఖమ్మం డీఎల్పీవో రాంబాబు, స్పెషల్ ఆఫీసర్ కే.నవీన్‌బాబు లు అన్నారు. సమగ్ర కుటుంబ సర్వే పై ఎన్యూమరేటర్లకు శిక్షణా సమావేశం శనివారం కారేపల్లి జూనియర్ కళాశాలలో జరిగింది. ఈసమావేశంలో వారు మాట్లాడుతూ 2011 సంవత్సరం తర్వాత కుటుంబ సర్వేను ప్రభుత్వం నిర్వహిస్తుందన్నారు. కారేపల్లి మండలంలో సర్వే కోసం 150 మంది ఎన్యూమరేటర్లు, 15 మంది సూపర్‌వైజర్లు ను నియమించటం జరిగిందన్నారు. ఎన్యూమరేటర్లుగా జీపీ కార్యదర్శులు, ప్రాధమిక పాఠశాల ఉపాధ్యాయులు, అంగన్‌వాడీ టీచర్ల ఉంటారన్నారు. ఒకొక్క ఎన్యూమరెటర్‌కు 150 కుటుంబాలు కేటాయించామన్నారు. ఈనెల 3,4,5 తేదిలలో ఎన్యూమరెటర్లు తమకు కేటాయించిన 150 కుటుంబాలకు స్టిక్కరింగ్‌వేసే పక్రియను ప్రారంభించాలన్నారు. 8వ తేది నుండి 15 రోజుల పాటు సర్వే జరుగుతుందన్నారు. 56 ప్రధాన ప్రశ్నలతో సర్వే జరుగుతుందని, వాటికి 19 అనుబంధ ప్రశ్నలు కూడా ఉంటాయన్నారు.



సర్వే పత్రంలో కోడిరగ్ ప్రకారం నింపాల్సి ఉంటుందన్నారు. ఇంటింటికి స్టిక్కరింగ్ వేసే సమయంలో యాజమానులను కుటుంబ సభ్యుల ఆధార్‌కార్డులు, సెల్ నెంబర్ల సమాచారం ఉంచుకోవాలని సూచించాలన్నారు. వివాహం జరిగి ఉమ్మడి కుటుంబంగా ఉంటున్న వారి విషయంలో జాగ్రత్తలు పాటించాలన్నారు. వివాహం జరిగిన వారు కోరితే వారికి వేరే కుటుంబంగా పరిగణించాలని సూచించారు. ఉపాధ్యాయులు మధ్యాహ్నం వరకు పాఠశాల విధులలో ఉండి తర్వాత సర్వేను జరపాలని కోరారు. సర్వే పూర్తి అయిన వెంటనే సూపర్‌వైజర్లు డాటా ఎంట్రీ బాధ్యతలను చేపట్టి పూర్తి చేస్తారన్నారు. అనంతరం పవర్‌పాయింట్ ప్రజంటేషన్ ద్వారా ఎన్యూమరేటర్లకు శిక్షణా ఇచ్చారు. ఈకార్యక్రమంలో తహసీల్దార్ సంపత్‌కుమార్, ఎంపీడీవో సురేందర్, ఎంఈవో జయరాజ్ తదితరులు పాల్గొన్నారు.

## పుష్పాలంకరణ వేడుక కార్యక్రమంలో పాల్గొన్న తుంబూరు దయాకర్ రెడ్డి, మేకల మల్లిబాబు యాదవ్



**కామేపల్లి, నవభూమి, నవంబర్ 2:** కామేపల్లి మండలం తాజా మాజీ ఎంపీపీ బానోతు సునీత - రాందాస్ ల కూతురు భవిత పుష్పాలంకరణ వేడుక లక్ష్మీ ఫంక్షన్ హాల్ లో ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర మంత్రివర్యులు పొంగులేటి శ్రీనివాసరెడ్డి క్యాంప్ ఆఫీస్ ఇన్ ఛార్జ్ తుంబూరు దయాకర్ రెడ్డి, డీసీసీబీ డైరెక్టర్ మేకల మల్లిబాబు యాదవ్ పాల్గొని చి. భవిత ను ఆశీర్వదించారు. బీసీల కుల గణన కార్యక్రమం, ఇంటింటి సర్వే కార్యక్రమం నిర్వహించబడుతుందని, అర్హులైన పేదలకు ఇందిరమ్మ ఇల్లు నియోజకవర్గానికి 3500 చొప్పున మంజూరు అవుతున్నాయని, ఈ కార్యక్రమం ప్రతి ఒక్కరు పాల్గొని జయప్రదం చేయవలసిందిగా వారు పిలుపునిచ్చారు. గత ప్రభుత్వం భారీ అవినీతి అక్రమాలకు పాల్పడిందని, ధరణి కార్యక్రమం వల్ల గ్రామాల్లోని రైతులు చాలా ఇబ్బందులు పడ్డారని ఆరోపించారు. ఈ కార్యక్రమంలో శీలం పుల్లయ్య మేకపోతుల మహేష్,రాయల ఉపేందర్, అంబడిపూడి సత్యం బానోత్ సీతారాములు, ఎంపీటీసీ బి సునీత,ఇమామ్ సత్తి వీరబాబు,గోపి, చిలుముల రమేష్,గబ్రు నాయక్, రాజు, అంబడిపూడి వెంకటయ్య, నగేష్, వెంకట్ బిక్షం, తెల్లబోయిన రాము,వెంకటేష్ మరియు తదితరులు పాల్గొన్నారు

## ఖమ్మం జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారిగా డాక్టర్ బి.కళావతి భాయి







**ఖమ్మంనగరం, నవభూమి, నవంబర్ 2:** ఖమ్మం జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి గా డాక్టర్ బి కళావతి భాయి శనివారం డాక్టర్ వి సుబ్బారావు దగ్గరనుండి ఛార్జ్ తీసుకొని భాద్యతలు స్వీకరించారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ బి సైదులు డిప్యూటీ డీఎంహెచ్ఓ , డాక్టర్ చందునాయక్ పీఓ,సీహెచ్ఐ, డాక్టర్ వెంకట రమణ పీఓ,ఎన్వీబీడీసీపీ,ఏ అండ్ ఎల్, పరిపాలనాధికారి డాక్టర్ మోత్యా, సాంబశివరెడ్డి డెమో , నవీన్ ఎస్ఓ, దుర్గ డీపీఓ, ఎన్హెచ్ఎం కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

## రేపు ఉద్యోగుల ఆత్మీయ సమ్మేళనం

**ఖమ్మం-నవభూమి,**ప్రభుత్వ ఉద్యోగులలో మానసిక ఒత్తిడి తగ్గించేందుకు, వారిలో ఉత్సాహాన్ని, ఐక్యతను పెంపొందించేందుకు ఈ నెల 3న తెలంగాణ ఉద్యోగుల గెజిటెడ్ ఆఫీసర్స్, ఉపాధ్యాయులు, కార్మికులు, పెన్షనర్స్ కుటుంబ సభ్యులతో ఆత్మీయ సమ్మేళనంతో వన సమారాధన నిర్వహించున్నట్లు టీజీ జేఏసీ రాష్ట్ర సెక్రటరీ ఏలూరి శ్రీనివాసరావు తెలిపారు.

# వందేళ్ల సుదీర్ఘ చరిత్ర భారత కమ్యూనిస్టు పార్టీది

- ఉత్సవాలకు సిద్ధం కావాలి - సిపిఐ ది నిర్మాణ సిద్ధాంత బలం
- సిపిఐ రాష్ట్ర కార్యదర్శి, కొత్తగూడెం ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు
- ఉత్సహంగా సిపిఐ జిల్లా స్థాయి కౌన్సిల్ సమావేశం



**పాల్వంచ నవంబర్ 2 నవభూమి ప్రతినిధి:** భారత కమ్యూనిస్టు పార్టీది వందేళ్ల సుదీర్ఘ చరిత్రని, ఈ చరిత్రను ప్రజలకు వివరించాలని సిపిఐ తెలంగాణ రాష్ట్ర కార్యదర్శి, కొత్తగూడెం శాసనసభ సభ్యులు కూనంనేని సాంబశివరావు అన్నారు. సిపిఐ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా స్థాయి కౌన్సిల్ సమావేశం పాల్వంచ సిఆర్ భవన్ లో శనివారం నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్య అతిధిగా హాజరైన కూనంనేని మాట్లాడుతూ సిపిఐది నిర్మాణ, సిద్ధాంత బలం అని అన్నారు. జిల్లా వ్యాపితంగా వందేళ్ల ఉత్సవాలను ఘనంగా నిర్వహించాలని పిలుపునిచ్చారు. జిల్లాలోని 476 గ్రామపంచాయతీలు, 124 మున్సిపల్ వార్డుల్లో ఎర్రజెండా రెపరెపలాడాలని, ఉత్సవాలను పండుగలా నిర్వహించేందుకు పార్టీ శ్రేణులు సిద్ధం కావాలని పిలుపునిచ్చారు. షరతులు, ఆంక్షలు లేకుండా రూ.2 లక్షల రైతు రుణాలను మాఫీ చేసేందుకు రాష్ట్ర ప్రభుత్వం చర్యలు చేపట్టాలని, ప్రతిపక్షాల నోళ్లు మూయించేందుకు, ప్రభుత్వంపై రైతులకు నమ్మకాన్ని కలిగించేందుకు ఇదొక్కటే మార్గమని అన్నారు. రుణమాఫీ జాప్యం రైతుల్లో ప్రభుత్వంపై నమ్మకం కోల్పోయే పరిస్థితి ఏర్పడుతోందన్నారు. ఖరీఫ్, రబీతో కలిపి రెండు దఫాలుగా రైతు భరోసా చెల్లించాల్సివుండగా నేటికీ దీనిపై స్పష్టత ఇవ్వలేకపోతోందన్నారు. రైతు భరోసా, రేషన్ కార్డులు, పెన్షన్లు వంటి ప్రధానమైన సంక్షేమ పథకాలపై ప్రభుత్వం దృష్టి సారించాల్సిన అవసరం ఉందని, పథకాల అమలు జాప్యం ప్రభుత్వానికి చేటు చేస్తుందన్నారు. బిసి కులగాణను స్వాగతిస్తున్నామని, ఐతే ఎస్సి, ఎస్టీ, మైనార్టీల లెక్కలు కూడా తేల్చాల్సిన భాద్యత ప్రభుత్వంపై ఉందన్నారు. గత ప్రభుత్వం చేసిన అప్పులవల్లే రాష్ట్రానికి లోటు బడ్జెట్ ఏర్పడిందని, దీన్ని చక్కదిద్దేందుకు రాష్ట్ర మంత్రివర్గం సమిష్టిగా శ్రమించాలని సూచించారు. కేంద్రం తీసుకున్న జమిలి ఎన్నికల విధానాన్ని సిపిఐ వ్యతిరేఖిస్తోందని, ఈ ఎన్నికలు రాజ్యాంగానికి విరుద్ధమని, కేంద్ర నిర్ణయాన్ని అడ్డుకొని తీరుతామన్నారు. కేంద్రం లోని బిజెపి ప్రభుత్వం కేవలం మతం పైనే మనుగడ సాగిస్తోందని, మతం పేరుతో ఓట్లు దండుకునే ప్రయత్నంలో భాగంగానే జమిలి ఎన్నికల జపాన్ని వల్లిస్తోదని విమర్శించారు. పంటల ధరలపై కేంద్రం ఎలాంటి నిర్ణయం తీసుకోకుండా రైతులను నష్టాల ఊభిలోకి నేడుతోదని విమర్శించారు. ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలపై స్పందిస్తూ వాటి పరిస్కారంకోసం కార్యకర్తలు కృషి చేయాలని తద్వారా పార్టీని మరింత బలోపేతం చేయాలనీ కోరారు.

సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్ కె సాబీర్ పాషా జిల్లా రాజకీయ పరిస్థితులు, భవిష్యత్తు కర్తవ్యాలపై వివరించారు. మున్నా లక్ష్మి కుమారి అధ్యక్షతన జరిగిన సమావేశంలో సిపిఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు బి అయోధ్య, ఎండి మౌలానా, జిల్లా కార్యవర్గ సభ్యులు ముత్యాల విశ్వనాథం, సరెడ్డి పుల్లారెడ్డి, కె సారయ్య, కల్లూరి వెంకటేశ్వర్ రావు, ఎస్ డి సలీం, చంద్రగిరి శ్రీనివాసరావు, నరాటి ప్రసాద్, రావులపల్లి రవికుమార్, రేసు ఎల్లయ్య, చంద్ర నరేంద్ర కుమార్, దేవరకొండ శంకర్, మండల కార్యదర్శులు వి పూర్ణచందర్ రావు, ఏ సాయిబాబు, వాసిరెడ్డి మురళి, జి రామకృష్ణ, యూసుఫ్, వి రమేష్, బంధం నాగయ్య, భూక్యా దస్రు, గుగులోత్ రాంచందర్, డి సుధాకర్, కేశవరావు, వి సతీష్, ధర్మ, జిల్లా సమితి సభ్యులు, ప్రజా సంఘాల జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు పాల్గొన్నారు.

# సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వేపై అవగాహన సమావేశం





**వుయ్యూరు శ్రీనివాసరావు, నవభూమి ప్రతినిధి.**

**ఎర్రుపాలెం,నవభూమి, నవంబర్ 2 :** ఈనెల ఆరవ తేదీ నుండి మొదలయ్యే సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వేలో భాగంగా ఎన్యూ మారేటర్లు సర్వే చేయడం లో తీసుకోవాల్సిన అంశాలపై తాసిల్దార్ మన్నే ఉషా శారద,ఎంపీడీవో బి సురేందర్ శనివారం మీనవోలు రైతు వేదికలో జరిగిన కార్యక్రమంలో అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎన్యుమరే టర్లు బ్లాక్ ప్రకారంగా ప్రతి ఇంటిని,ప్రతి కుటుంబాన్ని గుర్తించాలన్నారు.ఎన్యు మరేటర్లు ముందుగా ఇంటి గుర్తింపును పూర్తి చేసి ప్రతి కుటుంబమునకు హౌస్ లిస్టింగ్ స్టిక్కర్ అతికించా లన్నారు.ప్రతి ఇంటి నుండి కచ్చితమైన సమాచారాన్ని నమోదు చేయాలన్నారు. ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న ఈ సర్వే ముఖ్య ఉద్దేశం మండలం లోని షెడ్యూల్ కులాలు, షెడ్యూల్ తెగలు,వెనుక బడిన తరగతులు,ఇతర బలహీన తరగతుల అభ్యున్నతి కొరకు వివిధ సామాజిక,ఆర్థిక,విద్య, ఉపాధి,రాజకీయ అవకాశములు మెరుగు పరచడానికి,తగిన ప్రణాళికలు తయారు చేయడం దీని ముఖ్య ఉద్దేశ్యం అని ప్రజలకు తెలియజేయాలన్నారు.ఈ కార్యక్రమంలో ఏపిఎం వెంకటేశ్వర్లు,ఆర్ ఐ లు రవికుమార్,రాజశేఖర్, ఎంఈఓ మురళీ మోహన రావు,వివిధ శాఖల సిబ్బంది,రిసోర్స్ పర్సన్స్ పాల్గొన్నారు.

## భద్రాద్రిలో కార్తీక సందడి

**భద్రాచలం-నవభూమి :** కార్తీక మాసం సందర్భంగా భద్రాద్రి రామాలయం శనివారం భక్తులతో కిటకిటలాడింది. తెల్లవారుజామునుంచే వివిధ ప్రాంతాల నుంచి తరలివచ్చిన భక్తులు గోదావరి నదీ తీరంలో భక్తిశ్రద్ధలతో స్నానాలు ఆచరించారు. సమీప ఉప ఆలయమైన అన్నపూర్ణ సమేత కాశీవిశ్వేశ్వరస్వామి ఆలయం, అంబాసత్రంలోని శివాలయంతోపాటు పట్టణ పరిధిలో గల పలు ఆలయాల్లో మహిళలు పూజలు చేశారు. ఆలయ ఆవరణలో కార్తీక దీపాలు వెలిగించి స్వామివారి అభిషేకాలు చేశారు.నూతన దంపతులు సైతం నదిలో పుణ్యస్నానాలు ఆచరించి కార్తీక దీపాలు వదిలారు. దీంతో రామాలయ పరిసరాల్లో ఎటుచూసినా భక్తుల సందడే కనిపించింది. శివాలయంలో దేవస్థాన అనుబంధ ఆలయమైన అన్నపూర్ణ సమేత కాశీవిశ్వేశ్వరస్వామి ఆలయంలో ఉదయం నుంచి అర్చకులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. శివ భక్తులు కార్తీక మాసం సందర్భంగా దీక్షలు చేపట్టగా వారికి అర్చకులు ప్రత్యేక పూజలు చేశారు.

## విధులకు రాకుంటే.. రాం.. రాం..

**కొత్తగూడెం-నవభూమిబ్యూరో:** విధులకు గైర్హాజరవుతున్న ఉద్యోగులపై కఠినంగా వ్యవహరించాలని సింగరేణి యాజమాన్యం నిర్ణయించింది. కొత్తగా ఉద్యోగాల్లో చేరిన వారు కొన్నాళ్లకు సుదీర్ఘకాలం సెలవుల్లో వెళు తున్నారు.ఇది సంస్థకు భారంగా మారడంతో పాటు.. ఉత్పత్తి, ఇతర కార్యకలాపాలపై ప్రభావం చూపుతోంది. అలాంటి వారిని గుర్తించిన యాజమాన్యం దశలవారీగా చర్యలకు ఉపక్రమిస్తోంది. వీటికి సంబంధించిన విధివిధానాలను రూపొందించింది. గత బుధవారం ఉత్తర్వులు జారీ చేసింది. ఈ ప్రక్షాళనను జనవరిలోగా పూర్తిచేయాలన్నది లక్ష్యం.

తాజా వివరాల ప్రకారం మణుగూరు, భూపాలపల్లి, ఇల్లెందు, రామగుండం-1 ఏరియాల్లో గైర్హాజరయ్యే ఉద్యోగుల సంఖ్య అధికంగా ఉన్నట్లు యాజమాన్యం గుర్తించింది. ఈ అంశంపై తొలుత గనులు, డిపార్ట్మెంట్ల స్థాయిలో చర్యలు చేపడతారు. ఉద్యోగులు, వారి కుటుంబ సభ్యులతో మాట్లాడతారు. అప్పటికీ మార్పు కనిపించకుంటే కఠిన చర్యలకు ఉపక్రమిస్తారు.

# సీఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీ చేసిన ఎమ్మెల్యే కోరం



**ఇల్లెందు టౌన్ నవంబర్ 2 నవభూమి ప్రతినిధి:** ఇల్లెందు నియోజకవర్గానికి చెందిన పలువురు లబ్ధిదారులకు ఎమ్మెల్యే కోరం కనకయ్య సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులు అందజేశారు. శనివారం క్యాంపు కార్యాలయంలో 44 మందికి రూ.13 లక్షల విలువగల చెక్కులను పంపిణీ చేశారు. చల్లసముద్రం గ్రామపంచాయతీ నెహ్రూనగర్ గ్రామానికి చెందిన గోవింద్ నాయక్ కి సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కును ఎమ్మెల్యే కోరం కనకయ్య అందజేశారు. సహాయం అందుకున్న లబ్ధిదారులు సీఎం రేవంత్ రెడ్డికి, ఎమ్మెల్యే కనకయ్య కి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పట్టణ కాంగ్రెస్ నాయకులు, మండల కాంగ్రెస్ నాయకులు, మాజీ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ తాటీ బిక్షం, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

# గిరిజన మహిళా డిగ్రీ కళాశాలను సందర్శించిన కలెక్టర్ జితేష్ వి.పాటిల్





**కొత్తగూడెం నవంబర్ 2 నవభూమి ప్రతినిధి:** కొత్తగూడెం నెహ్రూ నగర్ లో గల గిరిజన సంక్షేమ మహిళా డిగ్రీ కళాశాలను జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ శనివారం సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన గురుకుల వసతి గృహంలో సౌకర్యాలు సమస్యలను విద్యార్థినీలను అడిగి తెలుసుకున్నారు. మెనూ ప్రకారం విద్యార్థులకు పౌష్టికాహారాన్ని అందిస్తున్నారా లేదా అని ఆరా తీశారు. నిబంధనల ప్రకారం విద్యార్థులకు దించాల్సిన ఆహారం, విద్యా సామాగ్రి ఇతర సౌకర్యాల గురించి అక్కడ విద్యార్థులను అడిగి తెలుసుకుంటూ వారికి ఎటువంటి ఇబ్బందులు కలగకుండా చూడాలని కళాశాల ప్రిన్సిపల్ అనురాధను ఆదేశించారు. ఈ సందర్భంగా ఆయన విద్యార్థినిలకు కావలసిన మెరుగైన వసతులు గురించి అడిగి తెలుసుకున్నారు. రాబోయే న్యాక్ అక్రిడేషన్ కోసం, విద్యార్థులు ఉన్నత భవిష్యత్తు ప్రణాళికలు ఏ విధంగా నిర్మించుకోవాలి అని విద్యార్థులకు మరియు సిబ్బందికు తగు సూచనలు చేశారు. విద్యార్థినులు ఏవైన సమస్యలు ఉంటే తమ దృష్టికి తీసుకొస్తే పరిష్కరిస్తామన్నారు. బాగా చదివి ఉన్నత స్థానాలకు చేరుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపల్, సిబ్బంది పాల్గొన్నారు.

# సర్దార్ పాపన్నగౌడ్ ఆదర్శంగా తీసుకుందాం...!

■ సినీ హీరో సుమన్, ఎంఎల్ఏ పిలుపు







**పెనుబల్లి, నవభూమి, నవంబర్ 2:** నిరంకుసత్వాన్ని నిర్భయంగా ఎదిరించి పోరాడిన వీరుడు, బహుజనులకు సమాజంలో మంచి గుర్తింపు తీసుకొచ్చిన సర్దార్ పాపన్న గౌడ్ ను నేటి యువత ఆదర్శం గా తీసుకోవాలని, ప్రముఖ సినీనటుడు సుమన్, సత్తుపల్లి శాసన సభ్యురాలు మట్టా దయానంద్ రాగమయి పిలుపునిచ్చారు. శనివారం మండల పరిధిలోని వంగా ముత్యాల బంజర్ లో వేముల నరసింహారావు సహకారం తో గౌడ సంఘం ఆధ్వర్యంలో నిర్మించిన పాపన్న గౌడ్ విగ్రహాన్ని వారు ఆవిష్కరించిన అనంతరం వంగ గిరిజపతి అధ్యక్షతన జరిగిన బహిరంగసభలో వారు మాట్లాడుతూ.. అణగారిన కులాలను, బహుజనులను, పీడిత ప్రజలను చైతన్యవంతులు గా తీర్చి దిద్దిన పాపన్న గౌడ్ జీవిత చరిత్ర ను ప్రతి ఒక్కరూ తెలుసుకోవాల్సిన అవసరం ఉందన్నారు. నాటి రాజరికం చేసేవాళ్ళు పాపన్న గౌడ్ ను ఎదుర్కొనేధైర్యంలేక రాజ ద్రోహి గా ముద్ర వేసినప్పటికి భయపడక ఎవ్వరికి తలవంచకుండా పోరాటాలు చేసిన ఘనత గౌడ్ దే నన్నారు. నిజాం నవాబ్ ప్రజా వ్యతిరేకపాలనకు వ్యతిరేకంగా ఆయన ఎన్నో కష్టలను ఎదురుకుని ప్రాణాలను సైతం లెక్క చెయ్యకుండా పోరాడిన వీరుడు నడిచిన బాటలోనే నడవాలని అన్నారు. గౌడ్ సోదరులకు అనేక సంక్షేమ పథకాలను అందించేందుకు కృషి చేస్తానని రాగమయి హామీ ఇచ్చారు. ముందుగా వి ఎం బంజర్ లో గౌడ సంఘం ఆధ్వర్యంలో భారీ ర్యాలీ నిర్వహించారు. కుక్క శ్రీనివాస్ గౌడ్ ఆధ్వర్యంలో గంగదేవిపాడుగ్రామంలో భోజనాలు ఏర్పాటు చేశారు. విగ్రహావిష్కరణ కార్యక్రమం కు ముందుండి అనేక సలహాలు, సూచనలు ఇస్తూ ఈ కార్యక్రమంను విజయవంతం చేసేందుకు కృషిచేసిన కుక్కా శ్రీనివాస్ గౌడ్, హైదరాబాద్ కు చెందిన ఏడుకొండలు గౌడ్లను అభినందించారు. పెనుబల్లి మండలం వి ఎం బంజర్ గ్రామంలో బహుజన చక్రవర్తి గోల్కొండ కోటను ఏలిన తొలి బహుజన వీరుడు శ్రీ సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ మహారాజ్ విగ్రహన్ని శనివారం సత్తుపల్లి ఎం ఎల్ ఎ డాక్టర్ మట్టారాగమయి, సీని హీరో సుమన్ తొ కలిసి ఆవిష్కరించారు,ఈ సందర్భంగా రాగమయి మాట్లాడుతూ సర్దార్ సర్వాయి పాపన్న పోరాట ఘన చరిత్ర గురించి ప్రజలకు వివరించారు, సర్వాయి పాపన్న నిజాం నవాబు నిరంకుశ పాలనకు వ్యతిరేకంగా పోరాటాలు చేసి ఘన చరిత్ర ఆయనది అన్నారు,సినీ హీరో సుమన్ సేవా కార్యక్రమాలు,ఆయన చేసిన మంచి పనులను కొనియాడారు, సత్తుపల్లి నియోజకవర్గంలోని గౌడ సోదర కుటుంబాలకు నిత్యం అందుబాటులో ఉంటామని, వారి సమస్యల పరిష్కారం కోసం అన్ని విధాల సహకరిస్తామనిఅన్నారు. త్వరలో మరికొన్ని కాటమయ్య రక్షణ కిట్లు గౌడ సోదరులకు అందిస్తామనిఅన్నారు, సుమన్ మాట్లాడుతూ సార్వాయి పాపన్న నైజాం నవాబ్ ప్రజా వ్యతిరేక పాలనకువ్యతితేకంగా పోరాటాలు చేసి బడుగు, బలహీన వర్గాల కు అండగా నిలవడం వలన సర్వా ప్రభుత్వం ద్రోహిగా చిత్రికరించారని అన్నారు,ఈ కార్యక్రమంలో వంగ చంద్రశేఖర్, బజ్జురి నాగేశ్వరావు, చలమాల విట్టల్, మల్లెల శ్రీను, పొట్లపల్లి వెంకటేశ్వరావు, వంగ చిన్న పందు,బజ్జురి వంశీ తదితరులు పాల్గొన్నారు.

# బీసీలు కులాల వారిగా విడిపోకండి

■ ఏకతాటిపై ఉంటేనే విజయం సాధిస్తాం

■ స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీలకు మొదటి ప్రాధాన్యత

■ రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ నాయకులు మైనంపల్లి హన్మంతరావు



**మెదక్ ప్రతినిధి నవభూమి:** రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీలకు కాంగ్రెస్ పార్టీ అధిక ప్రధాన్యత ఇవ్వనున్నట్లు తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ నాయకులు మైనంపల్లి హన్మంతరావు అన్నారు. శనివారం మెదక్ పట్టణంలోని ద్వారకా గార్డెన్స్ లో మెదక్ డీసీసీ అధ్యక్షులు ఆంజనేయులు గౌడ్ ఆధ్వర్యంలో నిర్వహించిన కులగణన సమావేశానికి కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు మైనంపల్లి హన్మంతరావు ముఖ్యఅతిథి గా విచ్చేసి మాట్లాడారు కాంగ్రెస్ పార్టీ బడుగు, బహీన వర్గాల అండగా ఉంటుందని సోనియా గాంధీ, రాహూల్ గాంధీ బీసీ లకు ప్రాధాన్యత ఇస్తారని ఆయన అన్నారు. అదే విధంగా బీసీ లు కులాల వారీగా విడిపోవద్దని, అలా జరిగితే బీసీ ల ఎదుగుదల కుంటుపడే అవకాశం ఉంటుందని అన్నారు. బీసీ లు ఐక్యతతో ఉంటేనే బీసీ లకు అన్ని అవకాశాలు దక్కనున్నాయని ఆయన పేర్కొన్నారు. మెదక్ నియోజకవర్గంలో ఎన్నో గ్రామాల్లో సొంతగా బోర్లను వేయడం జరిగిందని ఆయన గుర్తుచేశారు. అధికారంలో లేకున్నా కూడా గ్రామాల్లో సర్పంచ్ లను, ఎంపీపీ లను, జడ్పిటీసీ లను గెలిపించు కున్నామని ఆయన పేర్కొన్నారు. రాష్ట్రాల విభజన జరిగింది కేవలం రాజకీయ లబ్ధికోసం మాత్రమే తప్ప అభివృద్ధి కోసం కాదు అని ఆయన అన్నారు. గత ప్రభుత్వం ఏ గ్రామంలో కూడా పూర్తి స్థాయిలో పథకాలను ఇవ్వలేదని ఆయన ఎద్దేవ చేశారు. కాంగ్రెస్ పార్టీ పథకాలు ఆలోచన అందరికీ అందే విధంగా పద్ధతి ప్రకారం చేస్తున్నారని వెల్లడించారు. గత ప్రభుత్వం ఇచ్చిన ఇల్లు ఇప్పటి వరకు అందరికీ అందలేదని, రాహూల్ గాంధీ, సోనియా గాంధీ ప్రధాన మంత్రి అయ్యే అవకాశాలు ఉన్నా కాలేదన్నారు. రేవంత్ రెడ్డి ప్రజలకు న్యాయం చేయాలనే ఉద్దేశంతో వున్నారని బిఆర్ఎస్ ప్రభుత్వం రాష్ట్రాన్ని అప్పుల కుప్ప చేసి పెట్టిందన్నారు. బిఆర్ఎస్ పార్టీని బొందపెట్టేంత వరకు ఊరుకునే ప్రసక్తే లేదని ఆయన మండిపడ్డారు. ఈ కార్యక్రమంలో మెదక్ మున్సిపల్ చైర్మన్ చంద్రపాల్, నర్సాపూర్ నియోజకవర్గ ఇంచార్జి ఆవుల రాజిరెడ్డి, జిల్లా మహిళ అధ్యక్షురాలు సుజాత,రవీందర్ రెడ్డి, ప్రభాకర్ రెడ్డి, సుప్రభాతరావు,గంగ నరేందర్,హాఫీజోద్దీన్,తో పాటు తదితరులు ఉన్నారు.

# పరిశోధనాత్మక బోధనలతో ఉత్తమ ఫలితాలు

## కేయూ రిజిస్టార్ ప్రొఫెసర్ పి మల్లారెడ్డి

**ఖమ్మం, నవభూమి, నవంబర్ 2 :** నగరంలోని కాకతీయ యూనివర్సిటీ పీజీ కళాశాలను రిజిస్టర్ ప్రొఫెసర్ పి మల్లారెడ్డి శనివారం సందర్శించారు. ఈ సందర్భంగా సిబ్బందితో మాట్లాడారు. అధ్యాపకులు, సిబ్బంది పనితీరుని అడిగి తెలుసుకున్నారు. విద్యాభివృద్ధిలో అధ్యాపకులే కీలకమన్నారు. పరిశోధనాత్మక బోదనలతో ఉత్తమ ఫలితాలు సాధించడంతో పాటు ప్రవేశాల సంఖ్యను పెంచవచ్చన్నారు. కళాశాలకు కొత్త కోర్సులు ప్రవేశపెట్టేందుకు తన వంతు సహకారం అందిస్తామన్నారు. సమావేశంలో కేయూ స్పోర్ట్స్ బోర్డ్ సెక్రటరీ వై వెంకయ్య, ప్రిన్సిపల్ డాక్టర్ సిహెచ్ రవికుమార్, అధ్యాపక అధ్యాపకేతర సిబ్బంది పాల్గొన్నారు.









# కేంద్ర మంత్రివర్యులు కిషన్ రెడ్డి, ఎంపీ అరుణమ్మలకు దీపావళి శుభాకాంక్షలు

## తెలిపిన బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు పాలమూరు విష్ణువర్ధన్ రెడ్డి

**షాద్‌నగర్ నవభూమి ప్రతినిధి :** హైదరాబాద్‌లోని జూబ్లీహిల్స్‌లో మహబూబ్ నగర్ ఎంపీ డీకే అరుణమ్మని, బిజెపి రాష్ట్ర అధ్యక్షులు, కేంద్ర మంత్రివర్యులు కిషన్ రెడ్డిని, మెదక్ ఎంపీ రఘునందన్ రావు, చేవెళ్ల ఎంపీ కొండా విశ్వేశ్వర రెడ్డి, మరియు ఈటెల రాజేందర్ వారి స్వగృహం లో కలిసి దీపావళి శు భాకాంక్షలు తెలియజేసిన బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు పాలమూరు విష్ణువర్ధన్ రెడ్డి వారితో పాటు బిజెపి సీనియర్ నాయకులు ఇస్నాతి శ్రీనివాస్, మోహన్ సింగ్, లష్కర్ నాయక్, పసుల నర్సింహా యాదవ్, బల్వంత్ రెడ్డి, బోయ అశోక్, గడ్డమీది రాజు అత్తపూర్ మహేందర్ రెడ్డి, శ్యామ్ సుందర్ రెడ్డి, మల్ రెడ్డి మహేందర్ రెడ్డి,మిద్దె గణేష్,అనేమోని కృష్ణ, కుమ్మరి మహేష్,తదితరులు ఉన్నారు.

# అమరుల ఆశయ స్వప్నాల బాటలో సాగుదాం

- సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు నూపా భాస్కర్
- మండల కార్యదర్శి కోర్స రామకృష్ణ









**ములకలపల్లి నవంబర్ 2 నవభూమి:** ములకలపల్లి మండలం ముకమామిడి పంచాయితీలో సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ ప్రజాపంథా మండల కమిటీ సభ్యులు శాస్త్ర బోయిన వెంకటేశ్వర్లు అధ్యక్షతన ఏర్పాటు చేసిన అమరవీరుల సంస్మరణ సభలో సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ ప్రజా పంథా జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు నూపా భాస్కర్, పార్టీ ములకలపల్లి మండల కార్యదర్శి కోర్స రామకృష్ణ పాల్గొని గట్టగూడెం గ్రామంలో కణితి నాగేశ్వరావు స్థూపానికి నివాళులర్పించి మూకమామిడి గ్రామంలో తుర్సం కృష్ణ స్థూపానికి నివలర్పించడం జరిగింది. అనంతరం ఏర్పాటు చేసిన అమరవీరుల సభలో పాల్గొని మాట్లాడుతూ కమ్యూనిస్టు ఉద్యమంలో ఎందరో తమ ప్రాణాలర్పించారు. తెలుగు మాగాణం మీద సాగిన విరోచిత తెలంగాణ సాయుధ పోరాటంలో నాలుగువేల మంది కమ్యూనిస్టు యోదులు వీరమరణం పొందారని, నిజాం నిరంకుశత్వాన్ని ఎదిరించి సంఘం సింగమై కదిలి, జమీందారీ, జగీర్ధారీ కోటలు కూల్చి,మూడువేల గ్రాములలో ఎర్రజెండా రాజ్యాన్ని స్థాపించింది.పదిలక్షల ఎకరాల భూమిని పంచి, వెట్టి చాకిరిని రద్దు చేసిన ఆ పోరాటం చారిత్రాత్మకమైనది. మట్టి మనుష్యులను విప్లవ యోధులుగా మలిచిన చరిత్ర దానిది.1951 నుంచి 1967 దాకా కమ్యూనిస్టు ఉద్యమంలో స్తబ్దత,అంతర్మధనం నడిచింది. లక్షల పరితుల 1967 లో నగ్జల్బరి రైతుల భూమి పోరాటం 11 మంది బలిదానం భారత వినిలాకాశంలో ఒక కొత్త మెరుపులను ఆవిష్కరించింది. నగ్జల్బరి, శ్రీకాకుళం, గోపి వల్లభాపూర్ తదితర ఎన్నో చోట్ల పోరాటలు బద్దలైనాయి.ఆ తర్వాత వాటి అనుభవాలను బైరిజు వేసుకుంటూ గోదావరి లోయ పోరాటం సాగింది. ఈ పోరాటాలన్నీ రివిజనిజం మీద, మితవాదం మీద ఆగ్రహంతో మరో కోసకు కొట్టుకపోయి అతివాద అవకాశవాద విధానాలకు బలయ్యాయి అని, ఎన్నో సంఘర్షణాలు-ఎన్నో అనుభవాలు.పీడిత ప్రజల అంకితభావం,ప్రజల కోసం ప్రాణాలు ఇవ్వడం ఒక విలువగా,విప్లవ తేజంగా భావించారు. యాభై అయిదు ఏడ్ల కాలంలో విప్లవ ఉద్యమం కోసం తమ ప్రాణాలర్పించారు. భారత విప్లవ ఉద్యమంలో, స్వతంత్ర ఉద్యమంలో, భగత్ సింగ్, ఆజాద్, అల్లూరి, కర్తార్ సింగ్ లాంటి వారు ఎందరో వీర కిశోరాలు తృణప్రాయంగా ప్రాణాలర్పించారు. ఇక నాగ్జల్బరి తరం లో కమ్రెట్స్ సత్యనారాయణ సింగ్, చారు మంజుందారీ, కాను సన్యాల్, దేవులపల్లి, తరిమెళ్ళ నాగిరెడ్డి, చంద్ర పుల్లారెడ్డి, కొల్లా వెంకయ్య, మాదాల నారాయణస్వామి, గోదావరి లోయ పోరాట వారదులుగా సరైన పంథా కోసం జీవితం అంతా శ్రమించిన కామ్రేడ్స్ రాయల సుభాష్ చంద్రబోస్, డీవీ కృష్ణ, పోట్ల రామ నర్సయ్య, రామచంద్రయ్య, గడ్డం వెంకట్రామయ్య, అమరవీరులు పిట్ల ఎల్లయ్య, ఏనుగు అప్పయ్య, విద్యార్థి ఉద్యమ నాయకుడు కామ్రేడ్ జార్జిరెడ్డి, జంపాల చంద్రశేఖర్ ప్రసాద్, శ్రీపాద శ్రీహరి లాంటి వారు ఎందరో అమరులయ్యారు ఒక్కరా... ఇద్దరా ఎన్నో వందల మంది ప్రాణార్పణ చేశారని, ఆ అమర యోధులందరినీ పేరుపేరునా తలుచుకుందాం, నివాళులర్పిద్దాం, వారి త్యాగాలను గానం చేద్దాం, వారి బాటాను ఎంచుకుందాం, వారు ఆశించిన సోషలిస్టు రాజ్యం,ప్రజారాజ్య నిర్మాణం కోసం ప్రజలను వర్గ పోరాటాలలోకి, సామూహిక తిరుగుబాటులోకి సమీకరిద్ధాం. ఈ పరిస్థితులలో విప్ల ఉద్యమాన్ని ముందుకు తీసుకుపోవడానికి శపదం పునాలి, ఉద్యమాలలో ప్రాణాలర్పించిన అమరులను యాది చేసుకోవడం మన బాధ్యత అని మాట్లాడారు. నవంబరు ఒకటి నుంచి నవంబర్ తొమ్మిది వరకు సంస్కరణ సభలు జరుపుకోవాలని మాట్లాడటం జరిగింది. ఈ కార్యక్రమంలో పార్టీ గ్రామ కార్యదర్శిలు కనితి వెంకటేశ్వర్లు, తూర్సం భవాని, పైద కోటేశ్, కాకా బాబురావు, సున్నం రాజులు, కొండ్రు శ్రీను, కిసరి బాబురావు, దేవాళ్ళ దాసరి, కొండ్రు శ్రీను, దండా గోపాలరావు, ఎస్.కె ఇబ్రహీం, పాయం ముత్తయ్య, కణితి వీరస్వామి, గడ్డం వరప్రసాద్, పాయం రవి తదితరులు పాల్గొన్నారు.

# దోపిడి పీడన లేని సమ సమాజం కోసం పోరాడుదాం

- సిపిఐ ఎంఎల్ న్యూ డెమోక్రసీ



**మహబూబాబాద్ బ్యూరో నవభూమి-** దేశంలో దోపిడీ పీడన లేని సమ సమాజం కోసం తమ నిండు ప్రాణాలను ప్రజల కోసం ఇచ్చి నేల రాలిన అమరుల ఆశయ సాధనకై ఉద్యమాన్ని ఉధృతం చేద్దామని సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు కే గోవర్ధన్, మండల వెంకన్నలు అన్నారు. సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ ఆధ్వర్యంలో అమరవీరుల సంస్మరణ సభ ల వారోత్సవం లో భాగంగా మహబూబాబాద్ శనివారం మండలంలోని కంబాలపల్లి గ్రామంలో సంద్రలగూడెం నుండి కంబాలపల్లి అమరవీరుల స్థూపం వరకు భారీ ర్యాలీ నిర్వహించారు. అనంతరం బహిరంగ సభకు పార్టీ సబ్ డివిజన్ నాయకులు జంగిలి సోమనర్సన్న మాదారపు నాగరాజు అధ్యక్షతన సురేషన్న సైదులు సంస్మరణ బహిరంగ సభను నిర్వహించడం జరిగింది. ముఖ్య వక్తులుగా కే గోవర్ధన్, మండల వెంకన్నలు మాట్లాడుతూ భూమి కోసం భుక్తి కోసం ఈ దేశ విముక్తి కోసం సాగుతున్న విప్లవోద్యమంలో అనేకమంది అమరు లైనారు. సురేష్ అన్న సైదులు మానుకోట ప్రాంతంలో దొరలు,భూస్వాములకు వ్యతిరేకంగా పోరాటాలు నిర్వహిస్తూ మానుకోట ప్రాంతంలో వందల ఎకరాల పోడు భూములను పేద ప్రజలకు కొట్టించి పంచారు. ప్రజలలో పార్టీ ఆదరణ చూసి ఓర్వలేక ఇక్కడి దొరలు కామ్రేడ్ సురేష్ అన్నను మానుకోట ప్రాంతంలో ఫాతిమా స్కూల్ దగ్గర అరెస్టు చేసే అవకాశం ఉన్న పట్టుకొని కాల్చి చంపారు ఇలా చాలా మందిని రాజ్యం బూటకపు ఎన్కౌంటర్ పేరుతో కాల్చి చంపారు. నాటి నుండి నేటి వరకు పాలక పార్టీలు మారుతున్న వారి స్వభావం మాత్రం మారడం లేదు ప్రజా సమస్యల పరిష్కరించడంలో విఫలమవుతున్నారు. కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం కార్పోరేట్ శక్తులైన అదాని అంబానీ లపైఉన్న ప్రేమ ఓట్లు వేసి గెలిపించిన ప్రజలపై లేదని ఆవేదన వ్యక్తం చేశారు భారతదేశ సంపదనంతా వారికి ధారధత%శీ% చేస్తున్నారు బ్యాంకులలో వారి అప్పులను మారి టోరియం చేస్తున్నారు పేద ప్రజలు బ్యాంకులలో అప్పులు తీసుకుంటే వాటిని మాత్రం మాఫీ చేయడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు రాష్ట్రంలోని రేవంత్ రెడ్డి ప్రభుత్వం ఆరు గ్యారెంటీ లను అమలు చేస్తామని అమలు చేయకపోగా రుణమాఫీని 50% మందికి మాఫీ చేసి రైతుల రుణాలు మాఫీ చేశామని చెప్పుకుంటూ మూసి పేరా లక్షల కోట్ల రూపాయలని కాజేయాలని చూస్తుందని విమర్శించారు వీటికి వ్యతిరేకంగా ప్రజలు ఉద్యమించాలని అదే అమరులకు ఇచ్చే నిజమైన నివాలని వారు తెలిపారు. సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ జిల్లా కార్యదర్శులు గౌని ఐలయ్య, బండారు ఐలయ్యలు మాట్లాడుతూ అమరుల ఆశయ సాధనలో పునర అంకితమవుదామని దోపిడి పీడన లేని సమ సమాజ స్థాపన కోసం దున్నే వాడికే భూమి కావాలనె లక్ష్యంతో పీడిత రాజ్యం రావాలని కోరుకున్న అమరుల ఆశయాలను తుదకంట ముందుకు తీసుకు పోదామని వారు పిలుపునిచ్చారు ఈ కార్యక్రమంలో సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ మహబూబాబాద్ డివిజన్ కార్యదర్శి హలవత్ లింగన్న ,సబ్ డివిజన్ కార్యదర్శులు గుజ్జు దేవేందర్, పాపయ్య జిల్లా ,సభలో పాల్గొన్నారు.

# జూలురుపాడులో ఫ్రెండ్లీ క్రికెట్ మ్యాచ్ ఆడిన పోలీస్, ప్రెస్ జట్లు

## విజేతగా నిలిచిన పోలీస్ జట్టు,మంచి ప్రతిభ కనబరిచిన యస్ ఐ రాణా ప్రతాప్

## స్నేహ పూర్వక వాతావరణంలో ఉత్సాహంగా పాల్గొన్న మీడియా ప్రతినిధులు,పోలీసులు

**జూలురుపాడు,నవంబర్ 02(నవభూమి ప్రతినిధి)** క్రీడలు మానసిక ఒత్తిడిని తగ్గించి ప్రశాంతతను చేకూర్చే మంచి ఔషధమని క్రీడల ద్వారా స్నేహము,ఆరోగ్యం లభిస్తుందని పని ఒత్తిడి నుంచి ఉపశమనం కలుగుతుందని విద్యార్థి దశ లో క్రీడలు ఒక భాగం కావాలని యస్ ఐ బానోత్ రాణా ప్రతాప్ పిలుపు ఇచ్చారు. కొత్తగూడెం డి ఎస్ పి షేక్ అబ్దుల్ రెహమాన్ సూచనల మేరకు శనివారం మండల కేంద్రంలో పోలీసులు,పాత్రికేయుల మధ్య ఫ్రెండ్లీ క్రికెట్ మ్యాచ్ జరిగింది.ఇరు జట్లు ఉత్సాహపూరిత వాతావరణం లో పాల్గొని ఆడారు.పోలీస్ జట్టు విజేత గా నిలిచింది.స్వతహాగా క్రీడా కారుడైన యస్ ఐ అత్యుత్తమ ప్రతిభ కనబరిచి ఫోర్లు,సిక్సర్ ల తో 50 పరుగులు సాధించి జట్టును గెలుపు బాటలో విజయ తీరాలకు చేర్చారు. ఏ యస్ ఐ బోయనపల్లి తిరుపతి రావు 60 ఏళ్ల వయసు లో యువకులను ఉత్సాహపరుస్తూ క్రీడలో పాల్గొన్నారు.పోలీస్ సిబ్బంది వెంకట్,కృష్ణ,కోటేశ్వర రావు,రామకృష్ణ,ఇంటిలిజెన్స్ మురళి,కుటుంబరావు,వేణు తదితరులు పాల్గొన్నారు.

మీడియా ప్రతినిధుల జట్టుకు కెప్టెన్ గా మాదినేని సతీష్ వ్యవహరించారు. ప్రెస్ జట్టు ప్రతిభ కనబరిచి మంచి పోటినిచ్చింది.పాత్రికేయులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.అనంతరం బహుమతి ప్రధానం చేశారు.పాల్గొన్న క్రీడాకారులకు యస్ ఐ కృతజ్ఞతలు తెలిపారు.








# సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వే

# నిర్వహణకు ఏర్పాట్లు పూర్తి చేయాలి

- స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ డా. పి. శ్రీజ
- ప్రాథమిక టీచర్లను ఎన్యుమరేటర్లుగా నియామకం
- నవంబర్ 5 నాటికి హౌస్ లిస్టింగ్ ప్రక్రియ పూర్తి చేయాలి
- ధాన్యం కొనుగోలు కేంద్రాలను పూర్తి స్థాయిలో ప్రారంభించాలి
- ఇంటింటి సర్వే సన్నద్ధతపై, ధాన్యం, పత్తి కొనుగోళ్లపై వీడియో సమావేశం ద్వారా సమీక్షించిన అదనపు కలెక్టర్





**ఖమ్మం, నవభూమి బ్యూరో, నవంబర్ 2:** ఖమ్మం జిల్లాలో సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వే నిర్వహణకు అవసరమైన ఏర్పాట్లను పకడ్బందీగా పూర్తి చేయాలని స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ డా. పి. శ్రీజ అన్నారు. శనివారం స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ కలెక్టరేట్ లోని వీడియో కాన్ఫరెన్స్ హాల్ నుండి జిల్లాలోని తహసీల్దార్లు, ఎంపీడీఓ లు, ఎం.ఈ.ఓ లు, సంబంధిత అధికారులతో వీడియో సమావేశం ద్వారా ఇంటింటి సర్వే సన్నద్ధత పై, ధాన్యం, పత్తి కొనుగోళ్లపై సమీక్షించారు. ఈ సందర్భంగా స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ మాట్లాడుతూ, సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వే నిర్వహణకు ప్రాథమిక పాఠశాల టీచర్లను ఎన్యుమరేటర్ లుగా వినియోగించాలని, ప్రాథమిక పాఠశాలలు ఉదయం ఒక పూట మాత్రమే పని చేయాలని, మధ్యాహ్నం నుంచి టీచర్లు ఎన్యుమరేషన్ లో పాల్గొనేలా చూడాలని అన్నారు. సెలవు రోజుల్లో పూర్తి స్థాయిలో ఎన్యుమరేషన్ జరిగేలా ఉండాలని అన్నారు. ప్రతి అసెంబ్లీ నియోజకవర్గంలో సర్వే నిర్వహణకు అవసరమైన ఎన్యుమరేటర్లను మండలాల వారీగా 10 శాతం రిజర్వ్ తో సహా వెంటనే నియమించి, వారికి శిక్షణ అందజేయాలని అదనపు కలెక్టర్ సూచించారు. ప్రతి సూపర్ వైజర్ పరిధిలో ఒక రిజర్వ్ బృందం ఉండాలని అన్నారు. ప్రతి ఎన్యుమరేటర్ తన పరిధిలో 150 ఇండ్లు ఎక్కడ ఉన్నాయో చూసి, ఇంటి పైన స్టిక్కర్ అతికించాలని, హౌస్ లిస్టింగ్ ప్రక్రియతో స్టిక్కరింగ్ కూడా జరగాలని అదనపు కలెక్టర్ సూచించారు. నవంబర్ 5 నాటికి హౌస్ లిస్టింగ్ పూర్తి చేయాలని అదనపు కలెక్టర్ తెలిపారు. నవంబర్ 6, 7 తేదీలలో రెండవ దఫా ఎన్యుమరేటర్ లకు, డేటా ఎంట్రీ బృందాలకు శిక్షణ నిర్వహించాలని అన్నారు. ఒక సూపర్ వైజర్ పరిధిలో కనీసం 3గురు డేటా ఎంట్రీ ఆపరేటర్ లు నియమించాలని , అవసరమైన పక్షంలో స్థానికంగా ఉన్నవారిని ఎంపిక చేసుకోవాలని ఆదనపు కలెక్టర్ అన్నారు. ఖమ్మం జిల్లాలో ఉన్న సరిహద్దు మండలాల పరిధిలో చెక్ పోస్టుల వద్ద అధికారులకు డ్యూటీలు కేటాయించాలని అన్నారు. జిల్లాలో 5 మండలాల పరిధిలో ఉన్న 9 పత్తి కొనుగోలు కేంద్రాలను సంబంధిత తహసిల్దార్ లు సందర్శించి రిపోర్ట్ అందించాలని అదనపు కలెక్టర్ ఆదేశించారు. ధాన్యం కొనుగోలు కేంద్రాలు జిల్లా వ్యాప్తంగా పూర్తి స్థాయిలో ఓపెన్ చేయాలని అన్నారు. కోనుగోలు కేంద్రాలలో అవసరమైన పరికరాలు ఉండేలా జిల్లా మార్కెటింగ్ అధికారితో సమన్వయం చేసుకోవాలని సూచించారు. గన్ని సంచుల లభ్యత పరిశీలించి అవసరమైన గన్ని సంచులు ఆర్డర్ పెట్టాలని అన్నారు. ధాన్యం కొనుగోలు, ఎన్యుమరేషన్ లో ప్రజలకు ఏదైనా ఇబ్బందులు ఉంటే 1077 టోల్ ఫ్రీ నెంబర్ కు ఫోన్ చేసి ఫిర్యాదు చేయాలని, దీనిపై విస్తృతంగా ప్రచారం కల్పించాలని అదనపు కలెక్టర్ తెలిపారు. ఈ వీడియో సమావేశంలో ట్రైనీ కలెక్టర్ మృణాల్ శ్రేష్ఠ, సిపిఓ ఏ. శ్రీనివాస్, డి.ఈ.ఓ. సోమశేఖర శర్మ, డి.ఆర్.ఓ. రాజేశ్వరి, ఆర్డీఓ లు, డివిజనల్ పంచాయతీ అధికారి రాంబాబు, నియోజకవర్గ ఇన్చార్జి అధికారులు, మునిసిపల్ కమిషనర్ లు, ఎంపీఓలు, ఎం.ఎస్.ఓ. లు, సంబంధిత శాఖల అధికారులు, తహసీల్దార్లు, ఎంపీడీఓలు, తదితరులు పాల్గొన్నారు.

# సోమవారంలోపు ధాన్యం

# కొనుగోలు చేయకపోతే ధర్నాలు,రాస్తారోకోలు

- బిఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షురాలు మాజీ ఎమ్మెల్యే ఎం పద్మ దేవేందర్ రెడ్డి

**మెదక్ ప్రతినిధి నవభూమి-** ఏదో కొబ్బరికాయలు కొడుతూ కొనుగోలు కేంద్రాలు ప్రారంభించడం కాదని త్వరితగతిన అకాల వర్షాల నుంచి రైతులను ఆదుకుని ధాన్యాన్ని తూకం వేసి కర్షకులను ఆదుకోవాలని మెదక్ మాజీ ఎమ్మెల్యే పద్మాదేవేందర్ రెడ్డి ఆగ్రహం వ్యక్తం చేశారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూసోమవారం నుండి కొనుగోలు కేంద్రాల్లో దాన్యం తూకం చేయకపోతే బిఆర్ఎస్ పార్టీ శ్రేణుల తరపున అన్నదాతల పక్షాన నిలబడి పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు చేపడతామని ప్రభుత్వాన్ని హెచ్చరించారు. కాంగ్రెస్ ప్రభుత్వం రుణమాఫీ చేస్తామని చెప్పి పూర్తిస్థాయిలో రుణమాఫీ చేయకుండా రైతులను నిండా ముంచిందన్నారు. రైతు భరోసా ఇవ్వకుండా రైతులను నట్టేట ముంచిందని కాంగ్రెస్ పార్టీని నమ్మి రైతులు ఓట్లేస్తే ఆరు కాలం రైతులు కష్టపడి పండించిన పంటను కూడా ప్రభుత్వం కొనుగోలు



చేయకుండా రైతులకు చుక్కలు చూపిస్తున్నారని ఆగ్రహం వ్యక్తంచేశారు. గత బి అర్ ఎస్ ప్రభుత్వం రైతులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా వెనువెంటనే కొనుగోలు కేంద్రాల ప్రారంభించి త్వరితగతిన ధాన్యం తూకం వేసి 72 గంటల్లో రైతుల ఖాతాలో నగదు జమ చేశామని గుర్తు చేశారు. సన్న నరకానికి రూ. 500 బోనాస్ ఇవ్వడం దేవుడెరుగు, అసలు ధాన్యమే కొనడం లేదని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారని ఆరోపించారు. కొనుగోలు కేంద్రాల్లో రైతులకు టపారియన్ కవర్లు ఇవ్వకపోవడం ద్వారా ధాన్యం అకాల వర్షాలకు తడచి ముద్దయి మొలకలు వస్తున్నాయి.